@vaartanews @mvnewstv
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
www.mivaartanews.com
TGBIL/25/A0512
శుక్రవారం
09 అక్టోబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS
సంపుటి : 02
సంచిక :97
పేజీలు : 12 వెల : 5/-




PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE |

## దేశం 5జీ-రీచ్‌అవుట్ భవిష్యత్తు వైపు పయనిస్తోంది



- టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకే 'డిజిటల్ ఇండియా'
- డిజిటల్ ఇండియా అనేది టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తెచ్చే దిశగా జరిగిన ప్రయత్నమే
- ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో మోదీ ప్రసంగించారు.
- "డిజిటల్ అంతరం రూపంలో దేశం పెద్ద సవాలును ఎదుర్కొంటోంది
- గత 10-12 ఏళ్లుగా మొబైల్ ఫోన్ ఆధునిక సమాచార సాధనంగానే కాకుండా, సుపరిపాలనకు ఒక ముఖ్య సాధనంగా కూడా ఆవిర్భవించింది
- మొబైల్ ఫోన్ డిజిటల్ ఇండియా దార్శనికతకు కేంద్ర బిందువు

# ఓటమి భయంతోనే
# బీజేపీ కుట్ర

- ఓటు హక్కు ఉన్నవారు, ఓటు చోరీకి గురైన వారు అంటూ దేశాన్ని రెండు వర్గాలుగా విభజించారు
- ఓటమి భయంతో పేదల ఓట్లు తొలగించేందుకు బీజేపీ కుట్ర అంటూ రేవంత్ ఫైర్
- ఢిల్లీలో ఇండియా కూటమి నిరసనలో పాల్గొన్న సీఎం రేవంత్
- ప్రపంచంలోనే అతిపెద్ద ఓటు హక్కు హరణకు బీజేపీ ప్లాన్ అంటూ ఆరోపణలు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్
- ఓట్లు తీసేస్తే రేపు రిజర్వేషన్లు కూడా తీసేస్తారని హెచ్చరిక
- గల్లీ నుంచి దిల్లీ వరకూ పోరాటం
- ఎలక్షన్ కమిషన్‌ను సైమన్ కమిషన్‌లా ఉపయోగించేందుకు మోదీ ప్రయత్నం



హైదరాబాద్

ఓటమి భయంతోనే బీజేపీ దేశంలోని పేదల ఓటు హక్కును హరించాలని కుట్ర చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పేదలు, దళితులు, గిరిజనులు, ఓబీసీలు, మైనారిటీలు బీజేపీకి వ్యతిరేకంగా మారడంతో ఆ పార్టీ భయపడుతోందని, అందుకే వారి ఓట్లను దొంగిలించాలని చూస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఇండియా కూటమి చేపట్టిన నిరసనలో రేవంత్ రెడ్డి వరుసగా రెండో రోజు పాల్గొన్నారు. గురువారం రాజ్‌ఘాట్ వద్ద లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర ఇండియా కూటమి నేతలతో కలిసి ఆయన ధర్నాలో కూర్చున్నారు. ఈ సందర్భంగా సీఎం కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో రేవంత్ రెడ్డి బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "మతం, కులం, ప్రాంతం, భాష పేరుతో భారతీయులను విభజించడానికి బీజేపీ ప్రయత్నించింది. ప్రతిపక్షాలను బలహీనపరిచేందుకు, సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేసింది. ఇప్పుడు ఓటమి ఖాయమని తేలడంతో ఓటు హక్కు ఉన్నవారు, ఓటు చోరీకి గురైన వారు అంటూ - మిగతా 10లో

# నవంబరు 9న
# తుది జాబితా



- ఓటరు దరఖాస్తులు, తొలగింపుల గణాంకాల వెల్లడి
- ఫారం-7లపై ఎన్‌ఈవో క్లారిటీ
- హైదరాబాద్‌లో ఇటీవల భారీగా నకిలీ ఫారం-7లు లభ్యమవడం కలకలం
- తెలంగాణలో కొత్తగా ఓటు కోసం 4,88,417 మంది దరఖాస్తు
- ఓటు తొలగింపు కోసం 24,323 ఫారం-7లు అందాయి



## చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతాం

- సీఈసీ రాజీనామా చేయాల్సిందే'
- మోదీ, షాకు సద్బుద్ధి కలగాలని రాజ్‌ఘాట్ వద్ద ఇండీ నేతల ప్రార్థనలు
- రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించిన ఇండీ కూటమి నేతలు
- కన్నాట్‌ప్లేస్ నుంచి రాజ్‌ఘాట్‌కు ర్యాలీగా చేరుకున్న ఇండీ కూటమి నేతలు
- మోదీ, అమిత్ షాకు సద్బుద్ధి కలగాలని రాజ్‌ఘాట్ వద్ద నేతల ప్రార్థనలు



## సీఈసీ, కమిషనర్ల నియామకాలు రద్దు చేయాలి.. సుప్రీంకోర్టులో పిటిషన్

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్
- ఇద్దరు కమిషనర్ల నియామకం, 2023 చట్టంపైనా పిటిషన్‌లో అభ్యంతరం
- సెలక్షన్ కమిటీ నుంచి సీజేఐని తొలగించడాన్ని ప్రశ్నించిన పిటిషనర్
- సీఈసీ రాజీనామా కోరుతూ దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలు

# దేశంలో ప్రజాస్వామ్య
# పరిరక్షణే ధ్యేయం

- హైదరాబాద్‌లో ఇండీ కూటమి 'చలో లోక్‌భవన్' ఉద్రిక్తం
- మంత్రులను అరెస్ట్ చేసి పంజాగుట్ట పీఎస్‌కు తరలింపు
- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆందోళనలు కొనసాగిస్తాం: మహేశ్ గౌడ్
- ఇంత పెద్ద ఎత్తున వ్యతిరేకత వస్తున్నా కూడా పదవిలో కొనసాగడం సరికాదు
- తక్షణమే ఆయన స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని డిమాండ్




హైదరాబాద్

హైదరాబాద్‌లో 'సేవ్ డెమోక్రసీ' పేరుతో ఇండీ కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన చలో లోక్ భవన్ ఉద్రిక్తంగా మారింది. నెక్లెస్ రోడ్ నుంచి లోక్ భవన్ వరకు భారీ ప్రదర్శనగా ఇండీ కూటమి ప్రతినిధు లు ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, వామపక్ష పార్టీ నేతలు ఈ ప్రదర్శనలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా 'సేవ్ డెమోక్రసీ' పేరుతో ఇండీ కూటమి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేపట్టిన 'చలో లోక్‌భవన్' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు - మిగతా 10లో




## జూరాల కాలువకు నీరొదిలిన
# రైతులపై కేసు

- 14 మంది అన్నదాతలపై ఎఫ్ఐఆర్
- జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువ నుంచి బలవంతంగా నీటిని విడుదల చేసిన రైతులపై కేసు
- ప్రాజెక్టు డీఈఈ ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ దాఖలైంది

హైదరాబాద్

జూరాల ఎడమగట్టు కాలువ నుంచి నీటిని విడుదల చేసుకున్న రైతులపై అమరచింత పోలీసులు కేసు నమోదు చేశారు. జూరాల ప్రాజెక్టు అధికారుల ఫిర్యాదుతో 14 మంది రైతులపై ఎఫ్?ఐఆర్ దాఖలు చేశారు. పంటలు ఎండుతున్నందున కాలువలకు నీటిని విడుదల చేయాలంటూ గత నెలలో స్థానిక గ్రామాల రైతులు ఆందోళన నిర్వహించారు. - మిగతా 10లో



## సుప్రీంకోర్టు క్షమాగుణం వల్లే దేశంలో నేరాలు

- జస్టిస్ దీపాంకర్ దత్తా
- దేశంలో పెరిగిపోతున్న నేరాల గురించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- గతంలో హత్య కేసుల్లో శిక్షలు 'అరుదైన వాటిలో అత్యంత అరుదైన' సిద్ధాంతం ఆధారంగా ఉండేది
- 'క్షమా గుణానికి ఎక్కడో ఒక చోట ఎండ్ కార్డ్ పడాలి

# వచ్చేది మరో ఎండాకాలమే!

- రాష్ట్రంలో రానున్న రోజుల వాతావరణంపై ఐఎండీ అలర్ట్
- ప్రస్తుతం రాష్ట్రంలో వేసవిని తలపించేలా ఎండలు
- తెలంగాణ నుంచి నైరుతి రుతుపవనాలు నిష్క్రమిస్తాయి
- రానున్న 2 నెలల్లో ఎల్‌నినో ప్రభావం తీవ్రం
- వాతావరణ శాఖ అధికారి శ్రీనివాసరావు



# సంపాదకీయం

## ఈసీ వర్సెస్ సుప్రీం

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల వ్యవస్థనే ఇబ్బందుల్లోకి నెట్టారు. ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై దేశంలో ప్రస్తుతం తీవ్రమైన రాజకీయ మరియు న్యాయపరమైన వివాదం నడుస్తోంది. ఆయనకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు, కొంతమంది పౌర సమాజ కార్యకర్తలు ఆరోపణలు గుప్పిస్తుండగా, కోర్టులలో కూడా పిటిషన్లు దాఖలయ్యాయి. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ , సెంట్రలైజ్డ్ సాఫ్ట్‌వేర్ విధానాల వల్ల లక్షలాది మంది అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుండి తొలగించారంటూ ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఎన్నికల సంఘం నిర్ణయాల్లో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, మిగిలిన కమిషనర్ల అభ్యంతరాలను పక్కనబెట్టారని కొందరు మాజీ బ్యూరోక్రాట్లు, కార్యకర్తలు ఆరోపిస్తూ ఆయనకు "పబ్లిక్ ఇంపీచ్‌మెంట్ నోటీస్" పంపేందుకు ప్రయత్నించారు. జ్ఞానేశ్ కుమార్ ను సీఈసీ పదవి నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలంటూ దాఖలైన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తిరస్కరించింది. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత సంస్థ చట్టానికి లోబడే పనిచేస్తుందని కోర్టు వ్యాఖ్యానించింది. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎన్నికల సంఘం తీసుకున్న కొన్ని వివాదాస్పద నిర్ణయాలను సమీక్షించడానికి సుప్రీంకోర్టు అంగీకరించింది. మరొకవైపు కేంద్ర ఎన్నికల సంఘం తమపై వస్తున్న అంతర్గత విభేదాల వార్తలను ఖండించింది. గత ఏడాది కాలంగా తీసుకున్న నిర్ణయాలన్నీ కమిషనర్లందరి సమ్మతితో ఏకగ్రీవంగానే జరిగాయని స్పష్టం చేసింది. అలాగే పారదర్శకతను పెంచేందుకు వీలుగా సమావేశాల అజెండాలను ముందే పంచుకోవడం, మినిట్స్ విడుదల చేయడం వంటి కొత్త మార్పులను కూడా ఈసీ ప్రకటించింభారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నాఎఖీ ప్రక్రియలో భాగంగా దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల ఓటర్ల పేర్లను తొలగించడం, ఫారమ్-6 నిబంధనలలో మార్పులు చేయడం వంటి కీలక నిర్ణయాలను మిగిలిన ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి లు వ్యతిరేకించినప్పటికీ, జ్ఞానేశ్ కుమార్ ఒంటెత్తు పోకడలతో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపణలు వచ్చాయి. దాదాపు 14 సార్లు సహచర కమిషనర్లు దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు నివేదికలు వెల్లడించాయి. ఫారం 6 వివాదం ముదురుతోంది. ఎన్నికల సంఘం (ఈసీ) నిర్ణయాలు ఏకపక్షంగా ఉంటే వాటిని రద్దు చేస్తామని తాజాగా సుప్రీం కోర్టు చేసిన హెచ్చరికలతో ఈసీ చిక్కుల్లో పడింది. ఫారం-6 సవరణలను తాము ఆమోదించలేదని, అవి చట్టవ్యతిరేకంగా ఉంటే రద్దు చేస్తామని నిన్న (సోమవారం) సర్వోన్నత న్యాయస్థానం హెచ్చరించిన విషయం తెలిసిందే. ఫారం-6ను కొత్త ఓటర్ల నమోదు కోసం వినియోగిస్తారు. అయితే దీనిలో ఏకపక్షంగా సవరణలు చేశారని దేశవ్యాప్తంగా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేవారు ఫారం 6లో.. గత ఎస్ఐఆర్‌లో తమ పేరు/ తల్లిదండ్రుల పేరు/ తాత, నానమ్మల పేరు ఉందా అన్న విషయం తెలపాలంటూ ఈసీ సాఫ్ట్‌వేర్‌లో మార్పు చేశారంటూ కోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై సుప్రీం కోర్టు ఘాటుగా స్పందించింది. ఆ సవరణలను తాము ఆమోదించలేదని స్పష్టం చేసింది. మరోవైపు ఫారం-6 ఎలాంటి సవరణలూ చేయలేదని ఎన్నికల సంఘం కోర్టులో వాదించింది. తాము అదనంగా ఒక డిక్లరేషన్‌ను సమర్పించాలని ఆదేశాలు జారీ చేశామని చెప్పింది. పైగా ఈ మార్పులను బిహార్ 'సర్'పై ఇచ్చిన మే నెల తీర్పులో సుప్రీం కోర్టు కూడా సమర్థించిందని తెలిపింది. కాగా.. ఈసీఐ అధికారిక పోర్టల్‌లో ఫారం-6కు దరఖాస్తు చేసుకోవాలంటే ఈ అదనపు డిక్లరేషన్ తప్పనిసరిగా జతచేయాలి. ఇందుకోసం ఆ పోర్టల్‌లో 'ఫిల్ ఫారం-6', 'ఫిల్ డిక్లరేషన్' అని రెండు ఆప్షన్లు ఉంటాయి. ఇప్పుడు దీనిపై వివాదం రాజుకోవడంతో డిక్లరేషన్ ఆప్షన్‌ను ఈసీ తొలగించింది. ఇప్పుడు దీన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది, ఎవరి ఆదేశాలతో ఆ పత్రాన్ని తప్పనిసరి చేశారని ప్రశ్నిస్తోంది. ఈ నేపథ్యంలో ఈసీ పలు న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముంది. ఈ వ్యవహారం అధికార పక్షానికి లబ్ధి చేకూర్చేలా ఉందంటూ కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ సహా ఇండి కూటమి నేతలు ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలను ఎన్నికల సంఘం కొట్టిపారేసింది. ఒక బహుళ సభ్యుల కమిషన్‌లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడం సహజమని, అంతిమ నిర్ణయాలు ఏకాభిప్రాయంతోనే జరిగాయని వివరణ ఇచ్చింది. మరో వైపు ఏఐఎంఐఎం ప్రెసిడెంట్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఈ విషయంపై స్పందించారు. ఫామ్ 7 దరఖాస్తుల పేరుతో ఓట్లు తొలగించాలని చూస్తే పెద్దఎత్తున ఆందోళనలకు దిగుమతామని హెచ్చరించారు. ఫామ్ 7 పేరుతో తప్పుడు దరఖాస్తులు లేదా అప్పీళ్లు సమర్పిస్తే వారిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి" అని కోరారు. ఈ అంశంపై ఎన్నికల సంఘం కూడా స్పందించింది."ఫామ్ 7 దరఖాస్తుల విషయంలో అనర్హమైనవి సమర్పిస్తే తగిన చర్యలు తీసుకోవాలి" అని తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ అధికారి (సీఈవో) సి. సుదర్శన్ రెడ్డి జిల్లాల కలెక్టర్లకు సూచించారు. మరోవైపు, 'సర్' ప్రక్రియలో భాగంగా కర్ణాటకలో ఫామ్ 7 కింద దాదాపు నాలుగువేలకు పైగా ఓటర్ల పేర్లు తొలగించారని,వారిలో ఎక్కువ మంది ముస్లిం ఓటర్లు ఉన్నారంటూ ప్రచారం జరుగుతోంది. .మొత్తం మీద జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల వ్యవస్థను గబ్బు పట్టించారన్న ఆరోపణలయితే దేశ వ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో విపక్షాలు సక్సెస్ అయ్యాయి. జ్ఞానేశ్ కుమార్ మీ తాత, అమ్మమ్మల ఓటర్ల కార్డు ఐడీ నెంబరు చెబుతావా? అంటూ నెట్టింట కామెంట్స్ కూడా పెడుతున్నారు.

# పతకాలు చెప్పే పాఠం



నువ్వా నేనా అన్నట్టు తలపడే క్రీడోత్సవాల్లో కూడా యుద్ధంలో మాదిరే అవతలి పక్షంపై గెలిచి తీరాలన్న తపన, పట్టుదల ఉంటాయి. ఈర్ష్య, అహంకారం వంటివీ అప్పుడప్పుడు కనబడకపోవు. కానీ దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నెల్సన్ మండేలా చెప్పినట్టు ప్రపంచాన్ని మార్చే శక్తి, కోట్లాదిమందికి ప్రేరణగా నిలిచే సామర్థ్యం, ప్రపంచ పౌరుల్ని ఒక్కటిచేసే సత్తా క్రీడలకే ఉంటుంది. జపాన్‌లోని నగోయాలో రెండు వారాలు కొనసాగి, ఎన్నో అద్భుతాలు ప్రపంచానికందించిన ఆసియా క్రీడల సంరంభం ఆదివారం ముగిసింది. చైనా, జపాన్, దక్షిణ కొరియా క్రీడాకారుల తర్వాత పతక విజేతల్లో మన ఆటగాళ్లది నాలుగో స్థానం. 2023నాటి చైనా క్రీడోత్సవాల్లోనూ మన స్థానం అదే గనుక ఫర్వాలేదన్న అభిప్రాయం కలుగుతుంది. కానీ సంఖ్యరీత్యా ఈసారి తీసికట్టే. గతంలో 28 స్వర్ణపతకాలు గెలుచుకున్న మన దేశం ఇప్పుడు 21కి సరిపెట్టుకోవాల్సివచ్చింది. వెండి పతకాల్లో చూస్తే 38 నుంచి 28కి పడిపోయాం. కాంస్యంలోనూ అంతే. గతంలో వాటి సంఖ్య 41 కాగా ఇప్పుడు 37. షూటింగ్, ఆర్చెరీ, అథ్లెటిక్స్ విభాగాల్లో అనుకున్న స్థాయిలో స్వర్ణాలు గెలుచుకోలేకపోవటం పెద్ద లోటు. మనం నాలుగో స్థానంలో ఉన్నామన్న మాటేగానీ తొలి ముగ్గురితో పోలిస్తే చాలా దూరంలో ఉన్నట్టు లెక్క. ఉదాహరణకు 341 పతకాలతో చైనా, 269తో జపాన్, 150తో దక్షిణ కొరియా ఉన్నాయి. గతంలో 107 పతకాలు గెల్చుకున్న మన జట్లు ఇప్పుడు 85కి పరిమితమయ్యాయి. మన క్రీడాకారుల ఎంపిక ఈసారి కొంత కఠినంగానే ఉంది. పతకాలు రాబట్టగలిగేవారినే ఎంపిక చేయాలన్న పట్టుదల కనబడింది. అందుకు నిర్దేశించిన గీటు రాళ్లు కూడా చిన్నవేం కాదు. గత క్రీడోత్సవాల్లో, ఆసియన్ చాంపియన్‌షిప్, అంతర్జాతీయంగా గుర్తింపుపొందిన ఇతర టోర్నీల్లో తొలి ఆరుస్థానాల్లో నిలిచినవారినే జపాన్ పంపాలన్నది అందులో ముఖ్యమైన ది. గతంలో 'సొంత ఖర్చులతో వస్తాం. అవకాశమీయండి' అని అడిగే క్రీడాకారులు... మన్నించిన అభ్యర్థనలూ తక్కువేం కాదు. ఈసారి కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ అలాంటివారికి ఎట్టి పరిస్థితుల్లోనూ చోటీయరాదన్న కృతనిశ్చయంతో ఉంది. మెరుగ్గా ఆడేవారికి మాత్రమే అవకాశం ఇవ్వాలన్న సంకల్పం మంచిదే. ఇందువల్ల వెళ్లిన క్రీడాకారుల సంఖ్య తగ్గింది. వారిలో ఎక్కువ శాతంమంది మెడల్ రౌండ్ వరకూ వెళ్లగలిగారు. ఎప్పట్లాగే ఇతర ఈవెంట్లతో పోలిస్తే మనకు అథ్లెటిక్స్‌లోనూ, షూటింగ్ లోనూ ఎక్కువ పతకాలొచ్చాయి. వాటిల్లో కూడా సంఖ్యా పరంగా తగ్గినట్టే. ఆసియా క్రీడోత్సవాలను ఒలింపిక్స్‌కు ముందస్తు పరీక్షలుగా భావిస్తారు. అక్కడ పనితీరునిబట్టే ఒలింపిక్స్‌లో జాతకం ఎలా ఉండబోతోందో చెప్పవచ్చంటారు. చైనా క్రీడోత్సవాలకూ, జపాన్ ఉత్సవాలకూ మధ్య మన దేశం దాదాపు రూ. 98 కోట్లు వ్యయం చేసింది. కానీ సాధించింది చాలా తక్కువే. మనకొచ్చిన స్వర్ణాల్లో కూడా అత్యధికం...అంటే 21లో 13 టీమ్ ఈవెంట్స్‌కు సంబంధించినవే. సమష్టిగా, సమన్వయంతో ఆడి గెల్చుకోవటం ప్రశంసించదగ్గదే అయినా, ఒలింపిక్స్‌లో ఈ ఈవెంట్స్‌కు చోటుండదు. ఆటగాళ్ల పనితీరు మెరుగుపడిందా లేదా అన్నది చూడాలి తప్ప, పతకాలను చూసి అంచనాకు రాకూడదన్న అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి ఆదెల్ సుమారీవాలాతో ఏకీభవించటం కొంత కష్టమే. సగం స్వర్ణాలు క్రికెట్, కబడ్డీ, హాకీ వగైరాలకే వచ్చాయి. ఇవన్నీ జట్టు సమష్టి బలాన్ని చాటాయి... నిజమే. కానీ వ్యక్తిగత ఈవెంట్లలో మరింత మెరుగ్గా ఉంటే ఒలింపిక్స్‌కు అది లాభిస్తుంది. అంతర్జాతీయ సందర్భాల కోసం కఠిన నిబంధనలతో క్రీడాకారుల ఎంపిక, శిక్షణ వగైరాలు మంచిదే. కానీ పాఠశాల స్థాయినుంచే ఈ రంగంలో అర్హులైనవారిని గుర్తించి, స్పోర్ట్స్ అథారిటీలు, అకాడెమీలద్వారా వారిని సానబడితేనే జాతీయ స్థాయిలో మెరికల్లాంటి క్రీడాకారులు రూపొందుతారు. మన బడుల్లో మంచినీరు, మరుగుదొడ్లువంటి మౌలిక సదుపాయాల కల్పనే అంతంతమాత్రం. అలాంటిచోట క్రీడలకు చోటిస్తారని ఆశించటం దురాశే. ఏదేమైనా ఇప్పుడు బయటపడిన లోటుపాట్లను నిశితంగా గమనించి సరిదిద్దుకుంటే 2028లో జరిగే లాస్‌ఏంజెలెస్ ఒలింపిక్స్ నాటికి, 2030లో జరిగే దోహా ఆసియా క్రీడోత్సవాలనాటికి మన దేశం మరింత ఉన్నత స్థాయికెదుగుతుంది.

# ధాన్యం మాయలో దోషులు ఎవరు?



రాష్ట్రంలో రైస్‌మిల్లుల యజమానుల నిర్వాకం వల్ల ప్రభుత్వానికి చెందిన కోట్ల రూపాయల బియ్యాన్ని చీకటి బజారుకు పంపిన వైనం తెలిసి జనం నివ్వెరపోతున్నారు. 'భయం లేని కోడి బజార్ల గుడ్డు పెట్టినట్టు' ప్రభుత్వం, చట్టాల పట్ల ఏమాత్రం అదురూ బెదురు లేకుండా మిల్లర్లు రాష్ట్ర ఖజానాకు భారీగా తూట్లు పొడిచారు. ఈ వ్యవహారమంతా చూస్తే తప్పు రెండు వైపులా ఉందనిపిస్తున్నది. పంట దిగుబడి తర్వాత ప్రభుత్వం రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లుల్లో ఆడించి, వచ్చిన బియ్యాన్ని నెలవారీగా పేదలకు పంపిణీ చేస్తుంది. కస్టమ్ మిల్డ్ రైస్ విధానం ప్రకారం ప్రభుత్వం అప్పగించిన ధాన్యాన్ని రైస్‌మిల్లులు బియ్యంగా మార్చి ఇస్తాయి. అందుకుగాను వారికి క్వింటాలు లెక్కన మిల్లింగ్, రవాణా చార్జీలు ప్రభుత్వం చెల్లిస్తుంది. ధాన్యం అందిన 15 రోజుల్లో పౌరసరఫరాల శాఖకు బియ్యాన్ని అప్పగించవలసి బాధ్యత మిల్లులపై ఉంటుంది.

ఈ ఆగస్టులో సివిల్ సప్లయిస్ అధికారులు రైస్‌మిల్లుల తనిఖీలు చేపట్టగా దిమ్మతిరిగే వాస్తవాలు బయటపడ్డాయి. గత మూడేండ్లుగా ప్రభుత్వం అప్పగించిన ధాన్యంలో 2.7 లక్షల మెట్రిక్ టన్నుల దాకా లెక్కకు అందడం లేదని అధికారులు తేల్చారు. రైస్‌మిల్లుల్లో స్టాకుగా ఉండవలసిన సుమారు రూ.3,905 కోట్ల విలువైన బియ్యం గాయబ్ అయ్యాయి. ప్రభుత్వానికి అప్పగించవలసి బియ్యాన్ని మిల్లుల యజమానులు రాష్ట్రాన్ని దాటించి అధిక ధరలకు అమ్ముకున్నట్లు తెలుస్తున్నది. ఆ సొమ్ముతో వారు రియల్ ఎస్టేట్‌లో, సినిమా నిర్మాణాల్లో పెట్టుబడి పెట్టినట్టు, కొత్త రైస్‌మిల్లులు స్థాపించుకున్నట్లు విచారణలో తేలింది. పంపిణీకి సరిపడే బియ్యం మాత్రమే ఉన్నాయి, ఇప్పుడే మిల్లింగ్ చేయవద్దని చెప్పిన ఒకే మాటను సాకుగా తీసుకుని, అక్రమంగా ఆ సరుకును సరిహద్దులు దాటించారు.

రాష్ట్రంలోని రైస్‌మిల్లులు చాలావరకు ఈ నేరంలో భాగమయ్యాయి. తప్పు చేసిన చిన్నమిల్లుల యజమానులు తాము అమ్ముకున్న బియ్యం విలువను ప్రభుత్వానికి చెల్లించారు. మొత్తం రూ.3,905 కోట్లలో ఇంకా రూ.2,200 కోట్లు వసూలు కావలసి ఉన్నది. సివిల్ సప్లయిస్ చట్టాల ప్రకారం ఇలాంటి నేరాలకు పాల్పడితే వాస్తవ విలువకు తోడుగా 25 % జరిమానా విధిస్తారు. ఆ సొమ్ము చెల్లించకుంటే మిల్లును, దాని యజమాని ఆస్తులను జప్తు చేస్తారు. ఆ మిల్లును బ్లాక్‌లిస్ట్‌లో పెట్టి భవిష్యత్తులో ధాన్యం కేటాయింపు చేయరు. ఈ క్రమంలో సివిల్ సప్లయిస్ అధికారులు పలు జిల్లాల్లోని రైస్‌మిల్లుల యజమానులపై కేసులు నమోదు చేస్తున్నారు. సుమారు 360 మిల్లుల యజమానులు ప్రభుత్వ చర్యల నుంచి తమను రక్షించాలని కోర్టును ఆశ్రయించారు.

ప్రభుత్వ ఆకస్మిక తనిఖీలకు నిరసనగా తెలంగాణ రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు రాష్ట్రంలో గత నెల 12న మిల్లులు మూతపడ్డాయి. గత పదేండ్లుగా మిల్లింగ్ చార్జీలు చెల్లించని ప్రభుత్వం తమను దొంగల్లా చిత్రిస్తున్నదని వారు ఆరోపిస్తున్నారు. రైతుల పంటకు, ప్రజలకందే బియ్యానికి మధ్యవర్తిగా కీలక పాత్ర పోషిస్తున్న రైస్‌మిల్లులను కాపాడవలసిన అవసరం, బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. అందుకోసం తాము బకాయిపడిన సొమ్ముపై 12 % వడ్డీని, 25 % జరిమానాలు విధించవద్దని మిల్లర్లు కోరుతున్నారు. సీఎంఆర్ ఒప్పందం ప్రభుత్వానికి అనుకూలంగా ఏకపక్షంగా ఉన్నదని, దానికి సవరణలు అవసరమని వారు అంటున్నారు. ఒప్పందంలో పేర్కొన్నట్లు క్వింటాలు వడ్ల నుంచి 67 కిలోల బియ్యం రావడం లేదని, తడి వల్ల కొంత బియ్యం ముక్కిపోతున్నాయని, బరువు తగ్గుతున్నాయని, ఆ నష్టాన్ని తాము భరిస్తున్నామని చెప్తున్నారు. ఈ నష్టాలతో వేగలేక చాలా మిల్లులు అమ్ముకునే పరిస్థితి ఉన్నదని వారి వాదన. మూడేండ్లుగా సరియైన నిఘా కొరవడి, ప్రజా పంపిణీ వ్యవస్థపై పట్టు లేకుండా కాలం గడిపిన పౌరసరఫరాల మంత్రిత్వ శాఖ, అధికారులు ఇప్పుడే కండ్లు తెరిచినట్లు మిల్లుల మీద పడడానికి కారణమెవరు? దీని వెనుక స్వలాభాపేక్ష రాజకీయ కోణం ఉన్నదా? లేదా అధికారుల అవినీతి బాగోతమున్నదా? అనేది ముందు తేలాలి. బెదిరిపోయిన చిన్నచేపలు బకాయిలు చెల్లించగా ఇక మిగిలినవన్నీ పెద్ద చేపలే. రూ.90 కోట్ల బకాయి ఉన్న పెద్దమిల్లులు ఇప్పుడు సర్కార్‌తో బేరసారాలకు దిగాయి. ఈ మధ్య ఓ సమావేశంలో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఈ విషయంపై మాట్లాడుతూ-డిఫాల్ట్ మిల్లులపై విధించిన వడ్డీ, జరిమానా తొలగింపు గురించి ప్రభుత్వంతో చర్చిస్తానని అన్నారు. గత మూడేండ్లుగా సాగుతున్న ఈ తతంగంపై ముందే పరిస్థితులు చేయి దాటిపోకుండా ప్రభుత్వం చూసుకోవాలి. చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించి ఎలాంటి రాయితీలు ఇవ్వకుండా మొత్తం సొమ్ము ముక్కు పిండి వసూలు చేయాలి. అవన్నీ వదిలేసి మిల్లర్లకు అనుకూలంగా ప్రభుత్వం మొగ్గుచూపితే కోల్పోయిన కోట్లాది రూపాయల ప్రజాధనానికి బాధ్యత ఎవరు వహిస్తారు?

# బతుకమ్మ సంబరాల్లో ఏపీ మిథున్ రెడ్డి సందడి





- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక
- విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
- సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలి: ఏపీ మిథున్ రెడ్డి

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 8 మీ వార్త :**

**మహబూబ్‌నగర్ జిల్లా న్యూస్ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి హాజరై విద్యార్థులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులు, యువతీ యువకులతో కలిసి బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా ఏపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతిపై ఉన్న ప్రేమకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ వేడుకలను మహిళలు, విద్యార్థులు, యువతీ యువకులు ఆనందోత్సాహాలతో నిర్వహించడం సంతోషకరమన్నారు. విద్యార్థి దశ నుంచే మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించుకోవాలని, వాటి గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఆధునిక కాలంలోనూ తెలంగాణ సంస్కృతిని కాపాడుకుంటూ పండుగల ప్రాధాన్యతను యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలను నింపాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మలను అందంగా అలంకరించి నిర్వహించిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవేజ్, తిరుపతి నాయక్, అనుప శేఖర్, మాజీ ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి రమేష్, శివ జోగి, నవీన్, హరీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...

# రైతుల సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పనిచేయాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా నూతన కమిటీకి నియామక పత్రాలు
- రైతు సంక్షేమ పథకాలపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలి
- బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్ పోతుగంటి

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 8 మీ వార్త :**




**నాగర్‌కర్నూల్ జిల్లా న్యూస్ :** భారతీయ జనతా పార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా కిసాన్ మోర్చా నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాల అందజేత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులకు పార్టీ నాయకులు నియామక పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్ పోతుగంటి, జిల్లా అధ్యక్షులు నరేంద్రరావు, బీసీ కమిషన్ మాజీ సభ్యులు తలోజు ఆచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు లోచనారాయణ రెడ్డి, సోలంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్ పోతుగంటి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో రైతుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి కిసాన్ మోర్చా నాయకులు చురుకుగా పనిచేయాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు అందుతున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాల సమాచారాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో కిసాన్ మోర్చా నాయకులు కీలక పాత్ర పోషించాలని కోరారు. నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు పార్టీ బలోపేతంతో పాటు రైతాంగ సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని భరత్ ప్రసాద్ ఆకాంక్షించారు. రైతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. నూతన కమిటీ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రైతుల కోసం మరింత సమర్థవంతంగా పనిచేయాలన్నారు...

# అమ్మవారి శరన్నవరాత్రి ఆగమనం వేడుకలో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్




**వెంకట్ రెడ్డి నగర్, అక్టోబర్ 8 ( మన మీ వార్త):**

ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన అమ్మవారి దేవి శరన్నవరాత్రి వేడుకల ఆగమన కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకట్ రెడ్డి నగర్, రామ్ రెడ్డి నగర్, ఓల్డ్ రామంతపూర్, వాసవి నగర్, రామంతపూర్ ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకారపు అరుణ్ పటేల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, మిత్రులు అశోక్ సింగ్, హరీష్, అంబటి ప్రభాకర్, సునీల్ కుమార్‌తో పాటు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు వనపర్తి విద్యార్థినులు!

- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ
- ఆరు విభాగాల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన వనపర్తి విద్యార్థినులు
- 12, 13, 14 తేదీల్లో వికారాబాద్‌లో రాష్ట్రస్థాయి పోటీలు

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 8 మీ వార్త :**



**వనపర్తి జిల్లా న్యూస్ :** వనపర్తి జిల్లా విద్యార్థినులు తైక్వాండో క్రీడలో సత్తా చాటారు. గద్వాలలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబరిచిన వనపర్తి జిల్లాకు చెందిన ఆరుగురు విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వివిధ వెయిట్ కేటగిరీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. అండర్-38 కేజీల విభాగంలో వి. రాధిక, అండర్-44 కేజీల విభాగంలో బి. మణిచందన, అండర్-57 కేజీల విభాగంలో వై. హాసిని, అండర్-63 కేజీల విభాగంలో కె. శైలజ, అండర్-67 కేజీల విభాగంలో టీ. నిహారిక, ఓవర్-68 కేజీల విభాగంలో కె. జావలి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. విద్యార్థినుల ప్రతిభపై తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి కుర్వ శ్రీహరి మాస్టర్, వనపర్తి జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కంద్రేని వెంకటేష్, అధ్యక్షులు గుంపెనొల్ల స్వామి, ట్రెజరర్ ఏర్వ మహేష్, టెక్నికల్ చైర్మన్ డబ్బి యుగంధర్ గౌడ్ అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినులు ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడంలో శిక్షకుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో శిక్షకులు వాడ సురేష్, శివ నాయుడు, వాకిటి శివ తదితరులు పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినులను అభినందించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన ఈ విద్యార్థినులు 12, 13, 14 తేదీల్లో వికారాబాద్ పరిధిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి వనపర్తి జిల్లాకు పేరు తీసుకురావాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు...

## కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేల చర్యలు చేపట్టండి

- ఎంపీ వేం నరేందర్‌రెడ్డి ని కోరిన పరమేశ్వర్‌రెడ్డి



**ఉప్పల్, అక్టోబర్ 8 ( మన మీ వార్త):**

వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో కాంట్రాక్టు పద్దతిలో పని చేస్తున్న బోధనేతర ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి కోరారు. గురువారం పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో కాంట్రాక్టు పద్దతిలో పని చేస్తున్న బోధనేతర ఉద్యోగులు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి గారిని కలిశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు బోధనేతర ఉద్యోగుల సమస్యలను పరమేశ్వర్‌రెడ్డి ఎంపీ వేం నరేందర్‌రెడ్డికి వివరించారు. విశ్వవిద్యాలయంలో బోధనేతర సిబ్బంది నియామక సమయంలో వీరి యొక్క అనుభవాన్ని, సేవలను గుర్తించి కాంట్రాక్టు బోధనేతర ఉద్యోగులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి రెగ్యులర్ చేసేలా చూడాలన్నారు. ఇదే కాకుండా వీరందరికీ కూడా టైం స్కేల్ ప్రయోజనాలను అమలు చేయాలని కోరారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వైదయ బీమా సౌకర్యాన్ని కల్పించాలన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించి కాలనీ ప్రతినిధులకు మంజూరు పత్రాలను అందజేసిన ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్, అక్టోబర్ 8 ( మన మీ వార్త):**



ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తూ పనులను చేపడుతున్నామని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు.

కాప్రా సర్కిల్ పరిధిలోని సాకేత్ ఎక్స్‌టెన్షన్‌లో మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు రూ. 6.92 లక్షల నిధులను మంజూరు చేయించారు. గురువారం సాకేత్ ఎక్స్‌టెన్షన్ కాలనీ సంఘం ప్రతినిధులకు ఉప్పల్ లోని పరమేశ్వర్ రెడ్డి నివాసంలో నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్‌రెడ్డి అందజేశారు. అదేవిధంగా వంపుగూడలోని రెడ్డి కాలనీలో సిమెంట్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణ పనులకు రూ. 22.56 లక్షల నిధులను మంజూరు చేయించారు. ఈ మేరకు రెడ్డి కాలనీ సంఘం ప్రతినిధులకు కూడా నిధుల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, డివిజన్ అధ్యక్షులు శ్రీహరి, టిల్లు యాదవ్, ప్రభుగౌడ్, ప్రకాశ్‌రెడ్డి, సీనియర్ నాయకులు నాగశేషు, దాండ్ల మురళి, నాగరాజు, మల్లారెడ్డి, బాబురావు, విటల్ నాయక్, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు కాంగ్రెస్ డిమాండ్

- "చలో లోక్‌భవన్"లో భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు





**ఉప్పల్, అక్టోబర్ 8 ( మన మీ వార్త):**

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన "చలో లోక్‌భవన్" కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అజహరుద్దీన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డితో పాటు నర్సారెడ్డి, భూపతిరెడ్డి, ఇండియా కూటమి నాయకులు, ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను బలంగా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా, రాజ్యాంగ విలువలను పరిరక్షించడమే తమ ప్రధాన కర్తవ్యమని వారు పేర్కొన్నారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనది.. గ్రేటర్ ఇన్ఫ్రా సిఎండి సయ్యద్ ఇమామ్

- సీనియర్ జర్నలిస్టు వీరారెడ్డికి అవార్డు

**హైదరాబాద్, అక్టోబర్ 8 ( మన మీ వార్త):**






సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైనదని, అట్టడుగున ఉన్న ప్రజల పక్షాన నిలబడే వ్యక్తి జర్నలిస్ట్ అని గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ ఇమామ్ పేర్కొన్నారు. గురువారం రవీంద్రభారతిలో పీపుల్స్ మీడియా సంస్థ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టులకు జర్నలిస్ట్ ఎక్సెలెన్స్ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇమామ్ మాట్లాడుతూ సమాజానికి మూల స్తంభాలలో ఒకటైన మీడియా పాత్ర చాలా కీలకమైనదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ జర్నలిస్టులను గుర్తించి వారికి అవార్డులను అందజేసిన పీపుల్స్ మీడియా సంస్థ ప్రతినిధులను ఇమామ్ అభినందించారు. కార్యక్రమానికి హాజరైన సినీ నటుడు బాబు మోహన్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా జర్నలిస్టుల బాధ్యత మరింత పెరుగుతుందని అన్నారు. వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిని గుర్తించి వారిని ప్రోత్సహించడం ద్వారా వారు సమాజానికి మరింత సేవలు చేయడానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ రంగంలో విశేష సేవలు అందించిన పలువురు సీనియర్ జర్నలిస్టులకు బాబు మోహన్ సయ్యద్ ఇమామ్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమాలను అవార్డులను అందజేశారు. సాక్షి సీనియర్ జర్నలిస్టు చింతరెడ్డి వీరారెడ్డికి జర్నలిస్టు ఎక్సెలెన్స్ అవార్డును అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పీపుల్స్ మీడియా సంస్థ నిర్వాహకుడు సంపత్ రెడ్డి, డాక్టర్ సంజీవ్, ప్రైవేటు ఉద్యోగ సంస్థల అసోసియేషన్ అధ్యక్షుడు గంధం రాములు, నిజాంపేట మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్, తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య, జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

- ఎస్సై పోచంపల్లి సతీష్

**చిట్యాల, అక్టోబర్ 8 మీ వార్త :**






మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు మరియు సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ గంజాయి వంటి వ్యసనాల బారిన పడకుండా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాలు లేని సమాజ నిర్మాణం కోసం యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అలాగే ప్రస్తుత డిజిటల్ యుగంలో రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

తెలియని వ్యక్తులకు ఓటీపీ బ్యాంక్ ఖాతా వివరాలు చెప్పకూడదన్నారు.

సైబర్ మోసం జరిగితే వెంటనే ప్రభుత్వం కేటాయించిన హెల్ప్‌లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

సైబర్ నేరాలకు గురికాకుండా ఉండటానికి స్టాప్ థింక్ యాక్ట్ విధానాన్ని పాటించాలని అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉచిత యూనిఫామ్‌ల పంపిణీ జరిగింది. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత








- వనపర్తిలో కాంగ్రెస్--వామపక్షాల ధర్నా
- ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలి
- ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను పరిరక్షించాలి:
- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేన రెడ్డి
- తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ సంఘటన అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 8 మీ వార్త :**

**వనపర్తి జిల్లా న్యూస్ :** ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపు, ఎన్నికల ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు నిరసనగా ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు వనపర్తి జిల్లా కాంగ్రెస్, వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రాహుల్ గాంధీ, ఇండియా కూటమి చేపడుతున్న ఆందోళనకు మద్దతుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ సంఘటన అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేన రెడ్డి, సీపీఎం, సీపీఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, అఖిలపక్ష నాయకులతో కలిసి రాజేంద్ర ప్రసాద్ యాదవ్ ధర్నాలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ... ఓటు అనేది ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన కీలక ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపు, ఓట్ల విషయంలో తాము వ్యక్తం చేస్తున్న అభ్యంతరాల నేపథ్యంలోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించాలి. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం మరింత బలపడేలా పారదర్శకత, జవాబుదారీతనం, రాజ్యాంగబద్ధతకు ప్రాధాన్యం ఇవ్వాలి" అని ఆయన పేర్కొన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై విమర్శలు చేసిన రాజేంద్ర ప్రసాద్ యాదవ్, ప్రజాస్వామ్య వ్యవస్థలు, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ప్రజల హక్కులకు సంబంధించిన అంశాలను ప్రశ్నిస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తామని పేర్కొన్నారు....

# టీబీ నిర్మూలనలో వనపర్తికి మరో ముందడుగు







- 57 గ్రామపంచాయతీలకు 'టీబీ ముక్త' గుర్తింపు
- ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ
- గ్రామస్థాయి సమిష్టి కృషితోనే టీబీ నిర్మూలన సాధ్యం

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 8 మీ వార్త :**

**వనపర్తి జిల్లా న్యూస్ :** టీబీ నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న "టీబీ ముక్త భారత్" కార్యక్రమంలో వనపర్తి జిల్లా మరో ముందడుగు వేసింది. జిల్లాలో టీబీ ముక్త గ్రామపంచాయతీలుగా గుర్తింపు పొందిన 57 గ్రామపంచాయతీలకు ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ ) అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 57 గ్రామపంచాయతీలు టీబీ ముక్త గ్రామపంచాయతీలుగా గుర్తింపు పొందడం గర్వకారణమని అన్నారు. ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ గుర్తింపు సాధ్యమైందని తెలిపారు.టీబీ నిర్మూలనలో గ్రామస్థాయి భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్న కలెక్టర్.. మిగిలిన గ్రామపంచాయతీలు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి టీబీ నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

టీబీ లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించడం, అనుమానితులకు సకాలంలో పరీక్షలు నిర్వహించడం, వ్యాధి నిర్ధారణ అయిన వారికి పూర్తి స్థాయిలో చికిత్స అందించడం, చికిత్స పొందుతున్న వారిని నిరంతరం పర్యవేక్షించడం ద్వారా టీబీ వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు.గ్రామస్థాయి సిబ్బంది కృషి అభినందనీయం,జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ 57 గ్రామ పంచాయతీలు టీబీ ముక్త గ్రామపంచాయతీలుగా గుర్తింపు పొందడంలో ఎంపీడీవోలు, సర్పంచులు, మెడికల్ ఆఫీసర్లు, ఎమ్ఎల్హెచ్పి లు, ఎఎన్ఎమ్ లు, ఆశా కార్యకర్తలు అందించిన సేవలు అభినందనీయమని అన్నారు.ప్రతి గ్రామంలో టీబీపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అనుమానితులను గుర్తించి పరీక్షలకు పంపించడం, వ్యాధి నిర్ధారణ అయిన వారికి చికిత్స అందించడం, చికిత్స పూర్తయ్యే వరకు పర్యవేక్షించడం నిరంతరం కొనసాగించాలని సూచించారు.ప్రతి గ్రామపంచాయతీ టీబీ ముక్తంగా మారాలి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ టీబీ ముక్త గ్రామపంచాయతీలుగా గుర్తింపు పొందిన 57 గ్రామాలు జిల్లాలోని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీని టీబీ ముక్త గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా 57 టీబీ ముక్త గ్రామపంచాయతీల సర్పంచులు, సంబంధిత అధికారులు, ఆరోగ్య సిబ్బందిని జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు.

# డెంగీ బాధిత కుటుంబానికి బీజేపీ అండ

- కార్యకర్త కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం
- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు
- డెంగీ నివారణకు పారిశుద్ధ్యం, దోమల నియంత్రణ చర్యలు ముమ్మరం చేయాలి

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 8 మీ వార్త :**



**వనపర్తి జిల్లా న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని 8వ వార్డు బుడగ జంగాల కాలనీలో డెంగీ జ్వరంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపిన కొండపల్లి నందిని కుటుంబాన్ని బీజేపీ నాయకులు పరామర్శించారు. నందిని భర్త కొండపల్లి నీలకంఠం, కుటుంబ సభ్యులను కలిసి వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు.

బాధిత కుటుంబ పరిస్థితిని వనపర్తి పట్టణ అధ్యక్షులు బత్తిని మధు ద్వారా తెలుసుకున్న బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వనపర్తి నియోజకవర్గ బీజేపీ నాయకులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి స్పందించి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. తన వంతుగా రూ.5,000 ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...కష్టకాలంలో కార్యకర్తలకు, ప్రజలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. బాధిత కుటుంబం ఎదుర్కొంటున్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని తక్షణ సహాయం అందించినట్లు చెప్పారు. భవిష్యత్తులోనూ కుటుంబానికి తమవంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.బత్తిని మధు మాట్లాడుతూ...ప్రజలకు, కార్యకర్తల కుటుంబాలకు ఆపద వచ్చినప్పుడు నాయకులు మానవతా దృక్పథంతో స్పందించి అండగా నిలుస్తారని అన్నారు. వనపర్తి పట్టణంలో డెంగీ, ఇతర జ్వరాల నివారణకు పారిశుద్ధ్య చర్యలు, దోమల నియంత్రణ కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయాలని అధికారులను కోరారు.బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సందర్భంగా కుటుంబ సభ్యులు బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది రాజు, జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు బత్తిని మధు, 26వ వార్డు కౌన్సిలర్ విజయకుమార్ సాగర్, వార్డు ఇన్‌చార్జ్ కడమంచి శివ, వార్డు నాయకులు ఎం. నరసింహ, చిన్న ముత్యాలు, కొండపల్లి రోశయ్య తదితరులు పాల్గొన్నారు...

## గో దానం జీవన బంధం

- పెంచుకున్న ఆంబోతును గంగిరెద్దు వాళ్లకి దానం చేసిన చామన్ పెల్లి ఉపసర్పంచ్ గంగారెడ్డి

**లక్ష్మణ్ చందా,అక్టోబర్ 8 (మన మీ వార్త) :**



మండలంలోని చామన్ పల్లి గ్రామానికి చెందిన చామన్ పల్లి ఉపసర్పంచ్ ఏలేటి గంగారెడ్డి తన అల్లరి ముద్దుగా పెంచుకున్న ఆంబోతును గురువారం రోజున గంగిరెద్దు వాళ్లకి దానం చేశారు. సుమారు దీని విలువ 15 వేల నుండి 20 వేల వరకు ఉంటుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి సుదర్శన్ పాల్గొనడం జరిగింది.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## టస్మా ఉప్పల్ మండల అధ్యక్షుడిగా భూరెడ్డి సంజీవరెడ్డి

**- సంజీవరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర,జిల్లా నాయకులు**

రామంతాపూర్ ,అక్టోబర్ 8 ( మన మీ వార్త):





తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఉప్పల్ మండల అధ్యక్షుడిగా భూ రెడ్డి సంజీవ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. రామంతాపూర్లోని శ్రీ సాయి హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకుల సమక్షంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. అనిల్ కుమార్, రాష్ట్ర కోశాధికారి కె. శ్రీకాంత్ రెడ్డి, అధికార ప్రతినిధి లయన్ రామ్ చందర్, అసోసియేట్ ప్రెసిడెంట్ రామేశ్వర్ రెడ్డి,లయన్ సత్య రెడ్డి తదితర రాష్ట్ర నాయకులు హాజరై నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు ఎన్.శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. ఆంజనేయులు తదితర జిల్లా నాయకులు, ఉప్పల్ మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఉప్పల్తో పాటు చిలుకానగర్, నాచారం,మల్లాపూర్, నాగోల్,రామంతాపూర్ తదితర ప్రాంతాలకు చెందిన ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ... ఉప్పల్ మండలంలోని ప్రైవేట్ పాఠశాలల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం, కరస్పాండెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి కరస్పాండెంట్కు ట్రస్మా అండగా ఉంటుందని, విద్యా ప్రమాణాల మెరుగుదలతో పాటు పాఠశాలల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని చెప్పారు.

## నూతన కార్యవర్గాన్ని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



పరకాల ప్రతినిధి మన మీ వార్త :

**హనంకొండ జిల్లా పరకాల:**తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 యూనియన్ పరకాల డివిజన్ నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులను బిఆర్ఎస్ నాయకులు గురువారం రాత్రి సన్మానించారు. అధ్యక్షుడు కడివెండి ధనంజయ, కార్యదర్శి కానుగంటి కర్ణాకర్, ఉపాధ్యక్షులు రావుల రాజులను శాలువాతో సన్మానించి పూలమాలలతో సత్కరించారు. చివరగా అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దుబాసి వెంకటస్వామి, బొచ్చు శారద బాబురావు, బిఆర్ఎస్ నాయకులు శనిగిరపు నవీన్, తెలంగాణ కుమార్, మిత్రులు బుర్ర తిరుపతి,మేకల దిలీప్, దండ్ర వెంకట్ ,బొచ్చు రమేష్, బొట్ల రాజు, బుద్ధారం మొగిలి, పరమేశ్వర్, దుప్పటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన చందుపట్ల కీర్తి రెడ్డి

పరకాల ప్రతినిధి మన మీ వార్త :



హనంకొండ జిల్లా శాయంపేట: గట్లకనపర్తి గ్రామంలో ఇటీవల పరమపదించిన నాతి కల్పన కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి ఈరోజు పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు గంగుల రమణారెడ్డి, గిద్దమరి సురేష్, వనం దేవరాజ్, కొడపాక సంజీవరావు, మై భారత్ జిల్లా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన

**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ..**

పరకాల ప్రతినిధి మన మీ వార్త :



హనంకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెద్దాపురం హైస్కూల్ నందు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ వ్యవస్థను ప్రారంభించిందని తెలిపారు.విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ద్వారా పేద విద్యార్థులకు కూడా కార్పొరేట్ పాఠశాలలకు దీటైన విద్యా అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు.

# పెబ్బేరు పాలిటెక్నిక్ హాస్టల్లో కలకలం!

- చికెన్ తిన్న తర్వాత 40 మంది విద్యార్థినులు అస్వస్థత?
- ఫుడ్ పాయిజనా,వైరల్ ఫీవరా? అధికారిక నిర్ధారణపై ఉత్కంఠ
- హెల్త్ క్యాంప్ నిర్వహణపై భిన్న వాదనలు, సమగ్ర విచారణకు డిమాండ్
- అస్వస్థతకు కారణం తేల్చాల్సిందే... తల్లిదండ్రుల ఆందోళన

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 8 మీ వార్త :









**పెబ్బేరు మండలం న్యూస్ :** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ శివారులోని మహిళా పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్లో విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటన కలకలం రేపింది. బుధవారం రాత్రి హాస్టల్లో డిన్నర్లో చికెన్ తిన్న అనంతరం పలువురు విద్యార్థినులకు అనారోగ్య సమస్యలు తలెత్తినట్లు సమాచారం. దాదాపు 40 మంది వరకు విద్యార్థినులు అస్వస్థతకు గురైనట్లు సమాచారం వెలువడటంతో హాస్టల్లో ఆందోళన నెలకొంది.

అస్వస్థతకు గురైన కొందరు విద్యార్థినులను హాస్టల్ సిబ్బంది పెబ్బేరు పీహెచ్సీకి తరలించి వైద్య పరీక్షలు చేయించినట్లు తెలుస్తోంది. అయితే విద్యార్థినులు అస్వస్థతకు గురికావడానికి అసలు కారణం ఆహారం కలుషితం కావడమా? లేక వైరల్ ఫీవరా? అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. చికెన్ తర్వాతే అస్వస్థత?

బుధవారం రాత్రి చికెన్తో భోజనం చేసిన కొద్దిసేపటికే విద్యార్థినుల్లో కొందరికి అనారోగ్య లక్షణాలు కనిపించినట్లు సమాచారం. దీంతో ఫుడ్ పాయిజన్ జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే హాస్టల్ నిర్వాహకులు మాత్రం విద్యార్థినులకు వైరల్ ఫీవర్ కారణంగానే అస్వస్థత ఏర్పడిందని చెబుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అస్వస్థతకు గురైన విద్యార్థినుల వైద్య నివేదికలు, పరీక్షల వివరాలు, భోజన నమూనాల పరీక్షల ఫలితాలు కీలకంగా మారాయి. హెల్త్ క్యాంప్పై భిన్న వాదనలు,విద్యార్థినుల అస్వస్థతపై పెబ్బేరు జర్నలిస్టులు, ఏబీవీపీ నాయకులు వివరాలు కోరిన సందర్భంలో హాస్టల్ సిబ్బంది బుధవారం హెల్త్ క్యాంప్ నిర్వహించినట్లు, అందులో 22 మంది విద్యార్థినులకు వైరల్ ఫీవర్ ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపినట్లు సమాచారం. అయితే హెల్త్ క్యాంప్ నిర్వహించిన విషయం తనకు తెలియదని కళాశాల ప్రిన్సిపల్ చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో అసలు హెల్త్ క్యాంప్ ఎప్పుడు నిర్వహించారు? ఎంతమంది విద్యార్థినులకు పరీక్షలు చేశారు? వైద్యులు ఏం నిర్ధారించారు? అనే అంశాలపై స్పష్టత అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఘటనపై మున్సిపల్ చైర్మన్ పరిశీలన...**

విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం తెలియడంతో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ కళాశాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించినట్లు సమాచారం. మరోవైపు పీహెచ్సీలో విద్యార్థినులకు నిర్వహించిన వైద్య పరీక్షలకు సంబంధించిన వివరాలపై కూడా పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

వివిధ జిల్లాల నుంచి వచ్చి హాస్టల్లో ఉంటున్న విద్యార్థినులకు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వారి పరిస్థితిని అధికారులు, హాస్టల్ నిర్వాహకులు తక్షణమే పర్యవేక్షించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.వాస్తవాలు వెలుగులోకి రావాలంటే విచారణ తప్పనిసరి,విద్యార్థినుల అస్వస్థతకు అసలు కారణం ఏమిటన్నది వైద్యపరీక్షలు, ఆహార నమూనాల పరీక్షలు, హాస్టల్ వంటశాల పరిశుభ్రత, తాగునీటి నాణ్యత తదితర అంశాల పరిశీలన ద్వారా మాత్రమే తేలనుంది. ఫుడ్ పాయిజన్ అనుమానాల నేపథ్యంలో అధికారులు హాస్టల్లోని ఆహార పదార్థాల నమూనాలను సేకరించి పరీక్షించారా? వంటశాలలో పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నారా? తాగునీటి నాణ్యతను పరీక్షించారా? వంటి అంశాలపై కూడా సమగ్రంగా విచారణ జరగాల్సిన అవసరం ఉంది.విద్యార్థినుల ఆరోగ్య భద్రతకు సంబంధించిన అంశం కావడంతో ఘటనపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘన ఏదైనా తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు...

# ఖిల్లా ఘన్పూర్ గిరిజన ఆశ్రమ పాఠశాలపై విద్యార్థి సంఘాల ధర్నా







ఖిల్లా ఘన్పూర్ గిరిజన ఆశ్రమం లో తిరగని ఫ్యాన్ లు



- విద్యార్థులపై దాడుల ఆరోపణలు, హెచ్ఎంపై సమగ్ర విచారణకు డిమాండ్
- మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదంటూ ఆరోపణలు
- వారం రోజుల్లో హెచ్ఎంను తొలగిస్తాం డిటీడిఓ హామీ
- విద్యార్థుల సమస్యలపై నిర్లక్ష్యమేంటి? అధికారులను నిలదీసిన విద్యార్థి సంఘాలు
- గిరిజన విద్యార్థుల భద్రతపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలి
- హామీ అమలు కాకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం విద్యార్థి సంఘాల హెచ్చరిక

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 8 మీ వార్త :

**వనపర్తి జిల్లా,ఖిల్లా ఘన్పూర్ మండలం న్యూస్ :** ఖిల్లా ఘన్పూర్ గిరిజన ఆశ్రమ పాఠశాల, వసతి గృహంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల నాయకులు వనపర్తి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి (డిటీడిఓ ) కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రశ్నించినప్పుడు వారిపై దాడులు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. విద్యార్థులను బెదిరించడం, వారి సమస్యలను పట్టించుకోకపోవడం వంటి ఆరోపణలపై అధికారులు వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడం లేదని, ముఖ్యంగా చికెన్ విషయంలో నాణ్యతపై విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని నాయకులు ఆరోపించారు. విద్యార్థులకు అందుతున్న ఆహారం, వంటశాల నిర్వహణ, మెనూ అమలు తదితర అంశాలపై అధికారులు ప్రత్యేకంగా తనిఖీ చేయాలని కోరారు.

**హెచ్ఎంపై సమగ్ర విచారణకు డిమాండ్...**

ఆశ్రమ పాఠశాల హెచ్ఎంపై వచ్చిన ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విచారణ పూర్తయ్యే వరకు విద్యార్థుల భద్రతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని కోరారు.ధర్నా సందర్భంగా సమస్యలను పరిశీలించిన డిటీడిఓ వారం రోజుల్లో హెచ్ఎంను తొలగించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. అయితే ఈ హామీని అధికారులు అమలు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

**హామీ అమలు కాకుంటే ఉద్యమం ఉధృతం...**

విద్యార్థులపై దాడుల ఆరోపణలపై విచారణ జరిపించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాలలో మౌలిక వసతులు మరియు భద్రతపై అధికారులు దృష్టి సారించాలని నాయకులు కోరారు.విద్యార్థులపై దాడుల ఆరోపణలపై విచారణ జరపాలి,హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలి.. ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం అందించాలి..గిరిజన విద్యార్థులకు న్యాయం చేయాలి" అని వారు డిమాండ్ చేశారు.

డిటీడిఓ ఇచ్చిన హామీ అమలు కాకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బంజారా విద్యార్థి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్, టీజీవీపీ జిల్లా అధ్యక్షులు రవి యాదవ్, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి కుమార్ తదితరులు పాల్గొన్నారు...

# కాలం మారుతోంది...సాగు తీరు మారాలి!

- వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ఎంపికలో కొత్త ఆలోచన అవసరం
- నీటిని బట్టి పంట.. నేలను బట్టి రకం.. మార్కెట్‌ను అంచనా వేసే సాగు ప్రణాళిక
- ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యానికి ప్రాధాన్యం
- దిగుబడి కంటే రైతుకు మిగిలే నికర ఆదాయమే కీలకం
- శాస్త్రీయ సాగుతో పెట్టుబడి తగ్గించి.. లాభదాయకత పెంచుకోవాలి

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 8 మీ వార్త :



వాతావరణ పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. ఒకప్పుడు సీజన్ ప్రారంభం కాగానే ఏ పంట సాగు చేయాలన్న నిర్ణయం తీసుకునే రైతు.. ఇప్పుడు వర్షపాతం, ఉష్ణోగ్రతలు, నీటి లభ్యత, నేల స్వభావం, సాగు వ్యయం, మార్కెట్ ధరలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాలు ఆలస్యం కావడం.. సుదీర్ఘంగా పొడి పరిస్థితులు నెలకొనడం.. ఒక్కసారిగా భారీ వర్షాలు కురవడం.. ఉష్ణోగ్రతలు పెరగడం వంటి పరిణామాలు పంటల దిగుబడిపై ప్రభావం చూపుతున్నాయి.మరోవైపు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు పెరుగు తుండటంతో సాగు పెట్టుబడి భారంగా మారుతోంది. ఈ నేపథ్యంలో 'ఏ పంట వేయాలి?' అన్న ప్రశ్న కంటే.. 'ఏ పంట వేస్తే తక్కువ పెట్టుబడితో స్థిరమైన ఆదాయం వస్తుంది?' అన్నదే రైతుకు కీలకంగా మారాలి.

**నీటిని చూసి పంటను ఎంచుకోవాలి...**

తెలుగు రాష్ట్రాల్లో అన్ని ప్రాంతాల సాగు పరిస్థితులు ఒకేలా ఉండవు. కాలువలు, చెరువులు, బోర్లు వంటి నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో ఒక రకమైన పంటలు సాగు చేయవచ్చు. వర్షాధార, నీటి కొరత ప్రాంతాల్లో మాత్రం తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి.నీటి లభ్యత తక్కువగా ఉన్న చోట అధిక నీరు అవసరమయ్యే పంటలను సాగు చేయడం సాగు ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే ముందుగా అందుబాటులో ఉన్న నీటి వనరులను అంచనా వేసుకుని.. ఆ తర్వాతే పంటను నిర్ణయించుకోవాలి.నీటిని బట్టి పంట.. నేలను బట్టి రకం. వాతావరణాన్ని బట్టి సాగు పద్ధతి రైతు ప్రణాళికలో భాగం కావాలి.



**పప్పుధాన్యాలకు ప్రాధాన్యం...**

వర్షాధార ప్రాంతాల్లో కంది, పెసర, మినుము, అలసంద వంటి పప్పుధాన్యాలను ప్రాంతీయ పరిస్థితులకు అనుగుణంగా సాగు చేయవచ్చు. తక్కువ నీటి పరిస్థితుల్లో కంది వంటి పంటలు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడతాయి.పప్పుధాన్యాలను పంటల మార్పిడిలో చేర్చడం వల్ల రైతుకు మరో ఆదాయ మార్గం లభించడంతో పాటు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకునే అవకాశం ఉంటుంది. వర్షాలు ఆలస్యమయ్యే సందర్భాల్లో తక్కువ వ్యవధిలో పూర్తయ్యే పంటలను ఎంచుకోవడం ద్వారా పంట కాలాన్ని కూడా తగ్గించుకోవచ్చు.

**చిరుధాన్యాల వైపు మళ్లీ చూపు...**

రాగి, జొన్న, సజ్జ, కొర్ర, సామ వంటి చిరుధాన్యాలు తక్కువ నీటి పరిస్థితుల్లో సాగుకు అనుకూలంగా ఉండటంతో పాటు.. వినియోగదారుల్లోనూ వీటి పట్ల ఆసక్తి పెరుగుతోంది.అయితే మార్కెట్‌ను పరిగణనలోకి తీసుకోకుండా పెద్ద ఎత్తున చిరుధాన్యాలు సాగు చేయడం సరికాదు. స్థానికంగా కొనుగోలు కేంద్రాలు, ప్రాసెసింగ్ యూనిట్లు, మార్కెట్ డిమాండ్ ఉన్నాయా? అనే విషయాలను ముందుగానే తెలుసుకోవాలి.పంట పండించడం ఎంత ముఖ్యమో.. పండించిన పంటకు మార్కెట్ కల్పించుకోవడం అంతే ముఖ్యం.

**నూనెగింజల వైపు అడుగులు...**

వేరుశనగ, నువ్వులు, ఆముదం వంటి నూనెగింజలను కూడా ప్రాంతీయ పరిస్థితులకు అనుగుణంగా పరిగణించాలి. ఒకే పంటపై ఆధారపడకుండా పంటల కలయిక, పంటల మార్పిడిని పాటించడం ద్వారా వాతావరణ, మార్కెట్ ప్రమాదాలను కొంతవరకు తగ్గించుకోవచ్చు.

**వరి సాగులోనూ మార్పు అవసరం...**

వరి సాగును పూర్తిగా తగ్గించాల్సిన అవసరం లేదు. నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో వరి సాగు కొనసాగవచ్చు. అయితే నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటలను పరిశీలించాలి. వరి సాగు చేసే ప్రాంతాల్లోనూ నీటి పొదుపు పద్ధతులను అవలంబించాల్సిన అవసరం ఉంది.నీరు ఉన్న చోట వరి.. నీరు పరిమితంగా ఉన్న చోట ప్రత్యామ్నాయ పంట అనే ఆలోచన వైపు రైతులు కదలాలి. పత్తి, మొక్కజొన్నలోనూ లెక్కలు ముఖ్యం.గత సీజన్‌లో మంచి ధర వచ్చిందని.. ఈ సీజన్‌లో అదే పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేయడం సరైన నిర్ణయం కాదు.గతేడాది ధర,ఈ ఏడాది ధరకు హామీ కాదు.పెట్టుబడి ఎంత? దిగుబడి ఎంత? ధర తగ్గితే నష్టం ఎంత? మార్కెట్ పరిస్థితి ఎలా ఉంది? అనే అంశాలను అంచనా వేసుకున్న తర్వాతే పంట ఎంపిక చేసుకోవాలి.

**ఉద్యాన పంటల్లో అవకాశాలు జాగ్రత్తలూ...**

మామిడి, బత్తాయి, దానిమ్మ, మిరప, కూరగాయలు వంటి ఉద్యాన పంటలకు మంచి అవకాశాలు ఉన్నాయి. అయితే వీటిలో ప్రారంభ పెట్టుబడి, నీటి అవసరం, నిర్వహణ వ్యయం, మార్కెట్ ధరల హెచ్చుతగ్గులను ముందుగానే అంచనా వేయాలి.తోట వేయడం సులభమే.. ఏళ్ల తరబడి లాభదాయకంగా నిర్వహించడమే అసలు సవాలు.అందుకే ఉద్యాన పంటల ఎంపికలో మార్కెట్, నీటి లభ్యత, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులను సమగ్రంగా పరిశీ...

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు,

- వసతులు మెరుగ్గా ఉండాలి
- పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- పరకాల లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

పరకాల ప్రతినిధి మన మీ వార్త :



హనంకొండ జిల్లా పరకాల లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు, వసతులు ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులు, వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు.

బుధవారం హనుమకొండ జిల్లా పరకాల లో నూతనంగా అందుబాటులోకి తీసుకువచ్చిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు, వివిధ విభాగాల్లో వసతులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆసుపత్రిలోని జనరల్ మేల్, ఫిమేల్ వార్డులను సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న పేషంట్లతో కలెక్టర్ మాట్లాడి వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, గర్భిణీల యాంటీ నాటల్ వార్డ్, లేబర్ రూమ్, పోస్ట్ నాటల్ వార్డు, తదితర విభాగాలతో పాటు ఆసుపత్రిలోని మొదటి అంతస్తులో ఉన్న గదులను కలెక్టర్ పరిశీలించారు. తదుపరి ఏ ఏ విభాగాలకు గదులను కేటాయించనున్నారనే వివరాలు, వాటిలో కల్పించాల్సిన వసతులను గురించి అధికారులు, వైద్యులతో కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. ఆశా కార్యకర్తలు గర్భిణీల వివరాలను ట్యాబ్ లో ఏవిధంగా ఎంట్రీ చేస్తున్నారని వివరాలను ప్రత్యక్షంగా కలెక్టర్ పరిశీలించారు. ఆస్పత్రి ముందు భాగంలో ఉన్న ఖాళీ ప్రదేశం, పక్కనే ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, పాత ఎంపీడీవో కార్యాలయం గదులను పరిశీలించారు. ఆసుపత్రి పక్కనే నిర్మితమవుతున్న భవనాన్ని ఆసుపత్రికి ఉపయోగించుకునే అవకాశాన్ని పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఆసుపత్రిలో ఆయా విభాగాల పేర్లను సూచించే విధంగా సైన్ బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలని టీజీఎంఎస్ఐడిసి అధికారులను ఆదేశించారు. ఫిజియోథెరపీ, బ్లడ్ బ్యాంక్, తదితర విభాగాలకు సరిపోయే విధంగా గదులను కేటాయించాలన్నారు. ఆసుపత్రిలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి ముందు భాగంలో ఖాళీ ప్రదేశంలో ప్లాంటేషన్ చేయాలని, బాక్స్ డ్రైన్ ను నిర్మించాలన్నారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వంశీకృష్ణ, ఆర్ఎంవోలు డాక్టర్ నారాయణ రెడ్డి, డాక్టర్ బాలకృష్ణ, పరకాల మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్, ఆర్డీవో డిఎస్ వెంకన్న, టీజీ ఎంఎస్ఐడిసి ఈఈ నందూ పటేల్, తహసిల్దార్ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి డిఈ లోరిన, ఇతర అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్డు భూ సేకరణను త్వరగా పూర్తి చేసి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి





- కుడా ఛైర్ పర్సన్ గుండు సుధారాణి, వైస్ ఛైర్ పర్సన్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త అక్టోబర్ 08 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

నాయుడు పెట్రోల్ పంపు నుండి తూర్పు కోట వరకు భూ సేకరణ ప్రక్రియను పరిశీలించిన కుడా ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్ వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించిన మిగిలి ఉన్న భూ సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కుడా ఛైర్ పర్సన్ గుండు సుధారాణి, కుడా వైస్ ఛైర్ పర్సన్ , హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.

గురువారం వరంగల్ నాయుడు పెట్రోల్ పంప్ జంక్షన్ నుండి తూర్పుకోట, జాన్ పీరీలు గేట్ , తదితర ప్రాంతాలలో భూసేకరణ ప్రక్రియను, తూర్పుకోట వద్ద అభివృద్ధి చేయనున్న మోటును క్షేత్రస్థాయిలో కుడా ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్, అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కుడా ఛైర్ పర్సన్ గుండు సుధారాణి, వైస్ ఛైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఇన్నర్ రింగ్ రోడ్డు కు సంబంధించి పెండింగ్ భూ సేకరణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా తూర్పు కోట వద్ద మోటు అభివృద్ధికి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించాలని సూచించారు.

ఈ సందర్భంగా కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, కుడా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాబాయి, ఖిలా వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్, ఏపీవో శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చెన్నాపురంలో నేటి నుంచి భూ సర్వే

- సర్వే నంబర్ల వారీగా భూముల పరిశీలన..
- పత్రాలతో రైతులు హాజరుకావాలి

పరకాల ప్రతినిధి మన మీ వార్త :



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండలం చెన్నాపురం గ్రామంలో రెవెన్యూ అధికారులు గురువారం నుంచి భూ సర్వే చేపట్టనున్నారు. ఆర్డీఓ, తహసీల్దార్ సూచనల మేరకు సర్వే నంబర్ 8 నుంచి 15 వరకు దశలవారీగా సర్వే నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

సంబంధిత సర్వే నంబర్ల పరిధిలోని రైతులు తమ వద్ద ఉన్న పట్టాదారు పాస్‌బుక్కులు, భూమికి సంబంధించిన ఇతర పత్రాలను తీసుకుని తమ భూముల వద్దకు రావాలని సూచించారు. సర్వే నంబర్ల వారీగా భూములను పరిశీలించి పూర్తి వివరాలను నమోదు చేస్తామని తెలిపారు. చెన్నాపురం గ్రామ శివారు మొత్తం సర్వే పూర్తయ్యే వరకు రైతులు అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

భూ వివరాల పరిశీలన అనంతరం అర్హులైన రైతులకు పాస్‌బుక్కుల జారీకి చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. సర్వేకు వచ్చే రెవెన్యూ అధికారులకు రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## హనుమకొండ జిల్లాను పాల ఉత్పత్తి, దిగుబడిలో ముందంజలో నిలవాలిలిపాడి పరిశ్రమ అభివృద్ధి కై చర్యలు



- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త అక్టోబర్ 08 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :



హనుమకొండ జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధి పై జిల్లా పశు సంవర్ధక శాఖ, సహకార, పరిశ్రమల శాఖ, విజయా డెయిరీ, ఇతర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం జిల్లాలో పాల ఉత్పత్తి, దిగుబడిలో ముందంజలో నిలిపేవిధంగా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.

గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధి పై జిల్లా పశు సంవర్ధక శాఖ, సహకార, పరిశ్రమల శాఖ, విజయ డెయిరీ, మెప్మా, ఇతర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

జిల్లాలో ప్రస్తుతం ఉన్న పశుసంపద, పాల దిగుబడి, తదితర వివరాలను సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జిల్లాలో పాల దిగుబడి తక్కువగా ఉందని రానున్న రోజుల్లో దిగుబడి శాతం పెరిగేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తక్కువ దిగుబడి వస్తున్న మండలాలు, ప్రాంతాలను గుర్తించి పాల దిగుబడి ఎక్కువ సాధించే చర్యలు చేపట్టి మెరుగైన ఫలితాలు తీసుకురావాలన్నారు. పాడి రంగం బలోపేతానికి పశుసంవర్ధక శాఖ, పశు గణాభివృద్ధి, పాడి పరిశ్రమ శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. పాలు, పాల ఉత్పత్తుల విక్రయాలకు సంబంధించి మరిన్ని విజయ తెలంగాణ అవుట్ లెట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రాధా కిషన్, విజయ డెయిరీ డీడీ ధన్ రాజ్, జిల్లా సహకార అధికారి మోహన్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, పశు గణాభివృద్ధి సంస్థ ఏడీ డాక్టర్ సంపత్ రావు, మెప్మా డీఎంసీ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి దేవస్థానంలో ఈ నెల 11వ తేదీ నుండి 21వ తేదీ వరకు శ్రీ భద్రకాళి శరన్నవరాత్రులు




మన మీ వార్త అక్టోబర్ 08 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

ఓరుగల్లు ఇలవేల్పు దైవం శ్రీ భద్రకాళి దేవస్థానంలో ఈనెల 11 తేదీ నుండి 21వ తేదీ వరకు శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నామని మీడియా సమావేశంలో తెలిపిన ఆలయ ఈవో రామాల సునీత సమావేశంలో పాల్గొన్న అర్చకులు శేషు, ఆలయ సిబ్బంది తదితరులు....

## హనుమకొండ కలెక్టరేట్ వేదికగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం



మన మీ వార్త అక్టోబర్ 08 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

హనుమకొండ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ ఎన్. రవి గారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించి, ఓటర్ల జాబితా సవరణ మరియు నమోదు ప్రక్రియల వివరాలను వెల్లడించారు.

సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులు:

1. శ్రీ రావు అమరేందర్ రెడ్డి - బిజెపి
2. శ్రీ జి. ప్రభాకర్ రెడ్డి - సిపిఐ(ఎమ్)
3. శ్రీ బి. ప్రవీణ్ కుమార్ - బిఆర్ఎస్
4. శ్రీ కె. శ్యామ్ సుందర్ - టిడిపి
5. శ్రీ సయ్యద్ ఫైజుల్లా - ఎఐఎమ్ఐఎమ్

ఓటర్ల జాబితా సవరణ వివరాలు:

క్లెయిమ్‌లు, అభ్యంతరాల దాఖలుకు చివరి తేదీ 07-10-2026 నాటితో పూర్తయిందని, ప్రస్తుతం ఫారమ్ 6, 7, 8 లకు సంబంధించి మొత్తం 14,856 దరఖాస్తులు పరిశీలనలో (పెండింగ్‌లో) ఉన్నాయని అదనపు కలెక్టర్ తెలిపారు.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) ఆధారంగా 104-పరకాల, 105-వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 4,07,317 మంది ఓటర్లు ఉన్నారు.

వీరిలో తగిన ఆధార పత్రాలు సమర్పించి విచారణకు హాజరుకావాల్సిందిగా 1,32,062 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయడం జరిగింది.

మొత్తం ఓటర్లలో 3,83,165 మంది ఓటర్ల వివరాలు తుది ప్రచురణ (ఖీఱఅఱశ్రీ ూఇఎశ్రీఱమ్ఞఱశీఅ) కు సిద్ధంగా ఉంచబడ్డాయి. విచారణలో 689 మందిని అనర్హులుగా గుర్తించడం జరిగింది.

మిగిలిన 23,463 దరఖాస్తులు ప్రస్తుతం పరిశీలన ప్రక్రియలో ఉన్నాయని, వీటన్నింటిని చివరి తేదీ అయిన 05-11-2026 కంటే ముందే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం (ఫారమ్ -- 18): వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి కొత్తగా ఓటర్ల జాబితా తయారీ లో భాగంగా ఇప్పటివరకు 11,731 ఫారమ్ -- 18 నమోదు దరఖాస్తులు అందాయని, ప్రస్తుతం వాటి క్షేత్రస్థాయి పరిశీలన జరుగుతోందని తెలిపారు.

గత 2024వ సంవత్సరంలో ఈ నియోజకవర్గం పరిధిలో 43,729 మంది పట్టభద్రుల ఓటర్లు నమోదు చేసుకున్నారని గుర్తు చేస్తూ, ఈసారి కూడా అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రుడు ఓటరుగా నమోదయ్యేలా తమ పార్టీల తరఫున విస్తృత ప్రచారం కల్పించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను అదనపు కలెక్టర్ కోరారు.

## బాలల స్నేహపూర్వక నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: కమిషనర్ వెంకన్న

- నర్చరింగ్ నెయిబర్‌హుడ్స్--2.0' సిటీ లెవల్ వర్క్‌షాప్ నిర్వహణ

మన మీ వార్త అక్టోబర్ 08 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :





**జిడబ్ల్యుఎంసి, అక్టోబర్ 8:** చిన్నారులు, తల్లిదండ్రులు, కుటుంబాలకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన, పచ్చదనంతో కూడిన ప్రజా ప్రదేశాలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఔవీజ), వరల్డ్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ (ఔ=× ఇండియా) ఆధ్వర్యంలో 'నర్చరింగ్ నెయిబర్‌హుడ్స్--2.0' సిటీ లెవల్ వర్క్‌షాప్‌ను గురువారం జీడబ్ల్యుఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీడబ్ల్యుఎంసీ కమిషనర్ టి. వెంకన్న మాట్లాడుతూ.. పిల్లలు స్వేచ్ఛగా ఆడుకునేలా, తల్లిదండ్రులు ప్రశాంతంగా సమయం గడిపేలా నగరంలోని ప్రజా ప్రదేశాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్కులు కేవలం వినోదానికి పరిమితం కాకుండా చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి దోహదపడే విధంగా రూపుదిద్దుకోవాలని సూచించారు.

నగరంలో ఖాళీగా, నిరుపయోగంగా ఉన్న స్థలాలను గుర్తించి వాటిని పార్కులు, ఆట స్థలాలు, ఆహ్లాదకరమైన ప్రజా ప్రదేశాలుగా మార్చేందుకు మరింత విస్తృతంగా చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు. ఇప్పటికే సుమారు 20 ప్రాంతాల్లో పార్కులు, పైప్‌లైన్ తదితర మౌలిక సదుపాయాల పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేస్తామని చెప్పారు.

చిన్నారులు, కుటుంబాలకు అనుకూలమైన వాతావరణం కల్పించడంలో భాగంగా 0--5 సంవత్సరాల పిల్లలకు సురక్షితమైన ఆట స్థలాల రూపకల్పన, ప్లేగ్రౌండ్ సేఫ్టీ మార్గదర్శకాల అమలు, ఫ్రంట్‌లైన్ వర్కర్లకు శిక్షణ వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు వర్క్‌షాప్‌లో వివరించారు. బాలసముద్రం, క్రిస్టియన్ కాలనీ తదితర ప్రాంతాల్లో పిల్లలకు అనుకూలమైన ఆట స్థలాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమాల కొనసాగింపునకు శానిటేషన్, ఇంజనీరింగ్, హార్టికల్చర్ తదితర మౌలిక సదుపాయాల విషయంలో జీడబ్ల్యుఎంసీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. భాగస్వామ్య సంస్థలు, వివిధ ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ గుర్తించిన ప్రతి ప్రాంతాన్ని దశలవారీగా అభివృద్ధి చేసి, ఈ కార్యక్రమాన్ని నగరంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తామని స్పష్టం చేశారు.

వర్క్‌షాప్‌లో 2020--2026 మధ్య 'నర్చరింగ్ నెయిబర్‌హుడ్స్--2.0'లో భాగంగా చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై ప్రజెంటేషన్ మరియు ప్రదర్శన నిర్వహించారు. నగర ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు, వరంగల్‌ను పిల్లలు, కుటుంబాలకు స్నేహపూర్వక నగరంగా తీర్చిదిద్దేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఔ=× ప్రోగ్రామ్ మేనేజర్ అరుణిమా సేన్, సీనియర్ ప్రోగ్రామ్ అసోసియేట్స్ శబ్నా సీమాము, సుఫియాన్ ఖాజీ, సిహెచ్ఓ లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, హార్టికల్చర్ ఆఫీసర్ ప్రశాంత్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహేందర్‌తో పాటు ఇంజనీరింగ్, హార్టికల్చర్, మెప్మా, ఐసీడీఎస్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## బతుకమ్మ, దసరా ఉత్సవాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలి

- నగరంలోని ఉత్సవ ప్రదేశాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కమిషనర్ టీ. వెంకన్న

మన మీ వార్త అక్టోబర్ 08 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :





**జిడబ్ల్యుఎంసీ, అక్టోబర్ 8:** గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో ఈ నెల 10వ తేదీ నుంచి ప్రారంభం కానున్న బతుకమ్మ ఉత్సవాలు, 18, 20 తేదీల్లో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జీడబ్ల్యుఎంసీ కమిషనర్ టీ. వెంకన్న అధికారులను ఆదేశించారు.

గురువారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఉత్సవాల నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ గ్రేటర్ వరంగల్ నగరంలోని పద్మాక్షి గుట్ట, బొందివాగు, బంధం చెరువు, భద్రకాళి ఆలయం, వేయిస్తంభాల గుడి, గుండుచెరువు, పెద్ద చెరువు, హసన్‌పర్తి, ఉర్సుగుట్ట, బెస్తం చెరువు, రంగశాయిపేట, మెట్టుదర్వాజా, శివనగర్, కట్టమల్లన్న, తోట మైదానం, చిన్న వడ్డేపల్లి, కాశిబుగ్గ తదితర ప్రాంతాలను కమిషనర్ సందర్శించి సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. బతుకమ్మ వేడుకలు, దసరా ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

ఉత్సవ ప్రదేశాలు, ఆలయాల పరిసరాలు, ప్రధాన రహదారులు, చెరువుల వద్ద నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు.

అవసరమైన చోట్ల ఫాగింగ్, క్రిమిసంహారక మందుల పిచికారీ చేపట్టాలని, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

ప్రజల రద్దీకి అనుగుణంగా పారిశుధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచి, అవసరమైన చోట్ల ప్రత్యేక పారిశుధ్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు.

ఉత్సవ ప్రాంతాల్లో వీధి దీపాలు సక్రమంగా పనిచేసేలా మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన చోట్ల హైమాస్ట్ లైట్లు, అదనపు లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ స్థలాలను గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు.

బతుకమ్మ నిమజ్జనం అనంతరం పూలు, ఇతర వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి చెరువుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ ఆదేశించారు. ఉత్సవాలు ముగిసే వరకు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పనులను నిరంతరం పర్యవేక్షించాలని, సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు.

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బతుకమ్మ, దసరా ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ టీ. వెంకన్న సూచించారు.

ఈ పర్యటనలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, సీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజారెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, సంబంధిత ఈఈలు, డీఈలు, ఎంటమాలజీ అధికారి రజని సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారుల పరిశుభ్రత, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

- అక్రమ ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలి
- అధికారులను ఆదేశించిన కలెక్టర్, +ఔవీజ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్

మన మీ వార్త అక్టోబర్08 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :





**హనుమకొండ, అక్టోబర్ 8:** నగరంలో రహదారుల వెంట ఉన్న ఆక్రమణలను తక్షణమే తొలగించి, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, +ఔవీజ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు.

గురువారం +ఔవీజ ప్రత్యేకాధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, +ఔవీజ కమిషనర్ టి. వెంకన్నతో కలిసి నగరంలోని కల్లుమండువా జంక్షన్, చింతగట్టు, రామారం, కాకతీయ యూనివర్సిటీ రెండవ గేట్, ప్రధాన రహదారి తదితర ప్రాంతాల్లో పర్యటించి రహదారుల పరిస్థితి, ట్రాఫిక్, ఆక్రమణలు, పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు.

రహదారికి ఇరువైపులా ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగించే విధంగా ఏర్పాటు చేసిన బిల్‌బోర్డులు, ఫ్లెక్సీలు, డబ్బాలు తదితర ఆక్రమణలను గుర్తించి వెంటనే తొలగించాలని టౌన్ ప్లానింగ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులను ఆదేశించారు.

రహదారుల వెంట ఆక్రమణల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటమే కాకుండా ప్రమాదాలకు అవకాశం ఉన్నందున, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు, వాహనదారులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

అదేవిధంగా నగరంలోని పారిశుధ్య నిర్వహణను కూడా కలెక్టర్ పరిశీలించారు. రహదారులు, ప్రధాన కూడళ్లు, పరిసర ప్రాంతాల్లో నిత్యం పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తూ నగరాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా +ఔవీజ కమిషనర్ టి. వెంకన్న మాట్లాడుతూ రహదారుల వెంట ఆక్రమణలను గుర్తించి తొలగించడంతో పాటు, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ సందర్భంగా జవీనూ డాక్టర్ రాజారెడ్డి,సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, జనూ లక్ష్మారెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్,డిఎఫ్ ఓ శంకర్ లింగం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్ తో పాటు ఇంజనీరింగ్, పారిశుధ్య, టౌన్ ప్లానింగ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలను సంరక్షిస్తూ ఆయిల్‌పామ్ సాగు చేయాలి

- ఎల్‌నినో పరిస్థితుల్లో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు పాటించాలి: కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త అక్టోబర్ 08 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :



**వరంగల్, అక్టోబర్ 8:** ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల్లో ఆయిల్‌పామ్ రైతులు భూగర్భ జలాలు, నీటి వనరులను సంరక్షించుకుంటూ బిందు సేద్యం ద్వారా శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. తక్కువ నీటితో అధిక లాభాలు పొందే పంటల వైపు రైతులు దృష్టి సారించాలని, జిల్లాలో ఎగుమతులకు అవకాశమున్న పంటలను ప్రోత్సహించాలని అన్నారు.

గీసుకొండ మండలం కొనేమాకులలోని పీడీఆర్ గార్డెన్స్‌లో గురువారం వరంగల్ జిల్లా ఆయిల్‌పామ్ రైతుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. అధిక నీటి వినియోగం అవసరమయ్యే పంటల వైపు వెళ్లకుండా, నీటి పొదుపు పద్ధతులను అవలంబించాలని తెలిపారు.

ఆయిల్‌పామ్ సాగులో ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై జాతీయ ఆయిల్‌పామ్ పరిశోధన సంస్థ, పెదవేగి, ఏలూరు జిల్లా నుంచి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.వి. ప్రసాద్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు వివరించారు. ముఖ్యంగా నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం, పరాగసంపర్క కీటకాల వినియోగం, గెలల అభివృద్ధి తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

శాస్త్రవేత్త రాజు పోషకాల యాజమాన్యంపై రైతులకు సూచనలు అందించారు.

జిల్లా ఉద్యాన అధికారి ఆర్. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచడంతో పాటు రైతుల ఆర్థికాభివృద్ధికి ఉద్యానశాఖ అందిస్తున్న రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో ఆయిల్‌పామ్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, ఉద్యాన అధికారులు రాకేష్, జ్యోతి, మానస తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి సుమారు 400 మంది రైతులు అవగాహన సదస్సుకు హాజరయ్యారు.

## ఎస్‌ఏ-1 పరీక్షల నిర్వహణపై తనిఖీ



- దేవాపూర్ బాలికల పాఠశాలలో జిల్లా అధికారి ఆకస్మిక సందర్శన

దేవాపూర్, అక్టోబరు 8 (మన మీ వార్త మండల ప్రతినిధి) :



కాసిపేట మండలం దేవాపూర్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను మంచిర్యాల జిల్లా ఏసీఎంవో సీహెచ్ లక్ష్మయ్య గురువారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న సమ్మేటివ్ అసెస్‌మెంట్-1 (ఎస్ఏ-1) పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షా గదులను సందర్శించి విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను సమీక్షించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. పరీక్షల నిర్వహణలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పరీక్షల నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రొడ్డ గోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టిబి ముక్త్ భారత్ కోసం యువత చురుకుగా భాగస్వాములు కావాలి

- ప్రతి గ్రామాన్ని టిబి రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త అక్టోబర్ 08 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

టిబి ముక్త్ భారత్ సాధనలో యువత, ఎన్‌సీసీ క్యాడెట్లు, మై భారత్ వాలంటీర్లు చురుకుగా భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు.

టిబినిర్మూలనలో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు అనుమానిత కేసులను గుర్తించి సకాలంలో పరీక్షలు, చికిత్స అందేలా చూడాలని సూచించారు.

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించిన 'టిబి ముక్త్ భారత్ -- ఆయుష్మాన్ కోసం జోష్ టీముల' కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు.

అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి బ్యాక్టీరియా వల్ల కలిగే అంటువ్యాధి అని, ప్రధానంగా గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని కలెక్టర్ తెలిపారు.

చికిత్స పొందని టిబి రోగులు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వెలువడే సూక్ష్మక్రిముల ద్వారా ఇతరులకు వ్యాధి సోకే అవకాశం ఉందన్నారు. రెండు వారాలకు మించి తగ్గని దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం, ఆకలి తగ్గడం, నీరసం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి కఫ పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన వారికి వైద్యుల సూచన





మేరకు ఛాతీ ఎక్స్‌రే తదితర పరీక్షలు నిర్వహించి వ్యాధిని నిర్ధారించుకోవాలని తెలిపారు.

టిబి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా అందించే చికిత్సను వైద్యుల సూచనల మేరకు పూర్తిగా తీసుకుంటే వ్యాధి నయం అవుతుందని పేర్కొన్నారు. డ్రగ్ రెసిస్టెంట్ టిబిపై అప్రమత్తత అవసరం డ్రగ్ రెసిస్టెంట్ టిబి పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మందులను సక్రమంగా, నిర్దేశించిన కాలం పాటు తీసుకోకపోతే ఔషధ నిరోధకత ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. డ్రగ్ రెసిస్టెంట్ టిబి ఉన్నవారు వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ చికిత్సను పూర్తి చేయాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో టిబిపై అవగాహన కల్పించడంలో జోష్ టీములు, ఎన్‌సీసీ క్యాడెట్లు, యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. గ్రామాల్లో టిబి స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించి అనుమానిత కేసులను గుర్తించడం, అవసరమైన పరీక్షలు చేయించడం, వ్యాధి నిర్ధారణ అయిన వారికి చికిత్స అందేలా చూడాలని సూచించారు. ప్రతి గ్రామాన్ని టిబి రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మై భారత్ వాలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు, యువత, ప్రభావశీల వ్యక్తుల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్యశాఖతో పాటు అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లు సమన్వయంతో పనిచేసి వరంగల్ జిల్లాను టిబి రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని అన్నారు.

టిబి రహిత గ్రామాల సర్పంచులకు సన్మానం

టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో టిబి రహిత గ్రామాలుగా గుర్తించబడిన గ్రామాల సర్పంచులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి సన్మానించారు. శాలువాలతో సత్కరించి టిబి ముక్త్ భారత్ గ్రామాల సర్టిఫికెట్లను అందజేశారు. చాపలబండ గ్రామ సర్పంచ్ ఆలేటి పశు, దేశాయిపల్లి సర్పంచ్ ఉత్తరేణి భాగ్యలక్ష్మి, చెన్నారం సర్పంచ్ సింధం లలిత, కాశిగూడెం సర్పంచ్ పటాన్ రాజాక్, లోహిత గ్రామ సర్పంచ్ బొమ్మ నాగేష్‌లకు సర్టిఫికెట్లు అందజేశారు. నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్క అనిత తరపున ఎంపీడీవో వెంకట రమణ సర్టిఫికెట్ అందుకున్నారు.

అనంతరం టిబి నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి, నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యా రాణి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఐ. ప్రకాష్, డాక్టర్ ఆర్. రాజమౌళి, డాక్టర్ సాజిదా అతహరి, డాక్టర్ అరుణ్ జోషి, డిప్యూటీ డెమో ఎస్. వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, టిబి రహిత గ్రామాల సర్పంచులు, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎన్‌సీసీ కమాండర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు, మై భారత్ వాలంటీర్లు, విద్యార్థులు, టిబి విభాగ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యుత్ కోతలపై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ధర్నా

అక్టోబర్08( మన మీవార్త తుంగతుర్తి ప్రతినిధి):

- వ్యవసాయ విద్యుత్ కోతలపై రైతులతో కలిసి గాదరి కిషోర్‌కుమార్ ధర్నా
- రైతుల పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం.

**,తిరుమలగిరి:** వ్యవసాయానికి విద్యుత్ కోతలు విధించడాన్ని నిరసిస్తూ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలో రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా మారిందని గాదరి కిషోర్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు సాగునీరు అందక, మరోవైపు విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. గతంలో తుంగతుర్తి నియోజకవర్గానికి కాళేశ్వరం ద్వారా సాగునీరు అందించామని, ప్రస్తుతం ఆ నీళ్లు కనిపించడం లేదని విమర్శించారు. రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.

ప్రస్తుతం పంటలు పొట్ట దశలో ఉన్నాయని, ఈ కీలక సమయంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తే పంటలను కాపాడుకునే అవకాశం ఉందన్నారు. అయితే ప్రభుత్వం కనీస మానవత్వం లేకుండా వ్యవహరిస్తూ వ్యవసాయానికి సరిపడా విద్యుత్ అందించడం లేదని ఆరోపించారు. దీంతో రైతుల కళ్ల ముందే పంటలు ఎండిపోతున్నాయని అన్నారు.

గ్రామాల్లో ఎక్కడ చూసినా ఎండిపోయిన పంట పొలాలు, నెర్రలు వారిన నేలలు, రైతుల కన్నీళ్లే కనిపిస్తున్నాయని







కిషోర్‌కుమార్ అన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయిన చోట వెంటనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంలో అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

'యాదాద్రి పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి చేయాలి'

యాదాద్రి పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఉత్పత్తి చేయడం లేదని గాదరి కిషోర్‌కుమార్ ఆరోపించారు. సాగునీరు, విద్యుత్ కొరతతో వ్యవసాయ రంగం అస్తవ్యస్తంగా మారుతోందన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, పంటలు ఎండిపోకుండా వ్యవసాయానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

'ప్రజా క్షేత్రంలో శిక్షిస్తాం'

రాష్ట్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డిపై గాదరి కిషోర్‌కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రూ.50 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తూ, రేవంత్‌రెడ్డిని వదిలేది లేదని అన్నారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజా క్షేత్రంలో తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. రైతుల ఆవేదనతో ప్రభుత్వం నష్టపోయే పరిస్థితి వస్తుందని ఆయన అన్నారు. ఈ ధర్నా లో తిరుమలగిరి రైతులు మున్సిపల్ చైర్మన్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రఘునందన్ రెడ్డి,కౌన్సిలర్లు, పలు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శివ్వంపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ






శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (8):

వార్షిక తనిఖీలో భాగంగా శివ్వంపేట పోలీస్ స్టేషన్‌ను గురువారం మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని కేసు డైరీలు, జీడీ,ఎఫ్ఐఆర్‌లు, పెండింగ్ కేసులు,ఎన్‌బీడబ్ల్యూ తదితర రికార్డులను పరిశీలించారు. )పెండింగ్ కేసులను నాణ్యమైన దర్యాప్తుతో త్వరగా పరిష్కరించాలని ఎస్సై మధుకర్‌రెడ్డికి సూచించారు.

స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని, మహిళలు,వృద్ధులు, చిన్నారుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. మండలంలోని ప్రధాన కూడళ్లు,గ్రామాలు, సరిహద్దు ప్రాంతాల్లో గస్తీ ముమ్మరం చేయడంతో పాటు పాత నేరస్థులపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు.గంజాయి,అక్రమ మద్యం,జూదం,ఇతర అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి, బాధితులు వెంటనే 1930కు ఫిర్యాదు చేసేలా చైతన్యపరచాలని తెలిపారు.స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు యూనిఫాం నిబంధనలు పాటించాలని సిబ్బందికి సూచించారు.తనిఖీలో తూప్రాన్ సీఐ వెంకటరాజుగౌడ్,ఎస్‌బీసీఐ సందీప్‌రెడ్డి,ఎస్సై మధుకర్‌రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

## 2030 నాటికి టీ బీ రహిత దేశంగా మార్చాలి- ఎమ్మెల్యే గండ్ర.

**జయశంకర్ భూపాలపల్లి.** 2030 నాటికి దేశాన్ని టీబీ రహితంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీబీ రహిత గ్రామ పంచాయతీల సన్మానం, జోష్ బృందాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ముప్పు ఉన్న గ్రామాలను గుర్తించి మొబైల్ ఎక్స్‌రే వాహనాల ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. టీబీ నిర్ధారణ అయిన వారికి నాలుగు నెలల పాటు ఉచిత వైద్యం, మందులు అందిస్తుండగా.. బాధితులతో సన్నిహితంగా ఉండే వారికి వ్యాధి సోకకుండా మూడు నెలల పాటు ముందస్తు రక్షణ మందులు ఉచితంగా ఇస్తున్నట్లు స్పష్టంచేశారు. చికిత్స పూర్తయ్యే వరకు బాధితులకు నెలకు రూ.1,000 చొప్పున పోషణ భత్యం అందిస్తున్నట్లు వెల్లడించారు.గ్రామాల్లో టీబీ కేసులను గుర్తించడం, ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం మై భారత్ వాలంటీర్లతో జాయింట్ స్క్వాడ్, జోష్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టీబీ లక్షణాలు ఉన్నవారు సమీప ప్రభుత్వ వైద్య కేంద్రాల్లో ఉచిత పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తొలిదశలో గుర్తించి పూర్తి చికిత్స తీసుకుంటే టీబీని నయం చేసుకోవచ్చన్నారు.అనంతరం టీబీ రహిత గ్రామాలుగా ఎంపికైన 12 గ్రామ పంచాయతీల సర్పంచులను శాలువా, ప్రశంసాపత్రాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా. మధుసూదన్, వైద్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళకు మద్యంలో మత్తు పదార్థం కలిపి తాగించి బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్ చోరీ

- ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన మట్వాడ పోలీసులు
- రూ.1.80 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్ స్వాధీనం

మన మీ వార్త అక్టోబర్ 08 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :



మట్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళను మాయమాటలతో నమ్మించి, మద్యంలో మత్తు పదార్థం కలిపి తాగించి అపస్మారక స్థితికి చేర్చి, ఆమె వద్ద ఉన్న బంగారు ఆభరణాలు మరియు మొబైల్ ఫోన్‌ను చోరీ చేసిన కేసులో ముగ్గురు నిందితులను మట్వాడ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి సుమారు రూ.1,80,000/- విలువైన బంగారు ఆభరణాలు మరియు ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

**ఘటన వివరాలు**

తేదీ 26.09.2026 న వీ+వీ ఆసుపత్రి నర్సింగ్ హాస్టల్ సమీపంలోని చెట్ల ప్రాంతానికి బాధితురాలిని నిందితులు మాయమాటలు చెప్పి రప్పించారు. అనంతరం ఆమెకు మద్యంలో మత్తు పదార్థం కలిపి తాగించారు. దీంతో బాధితురాలు అపస్మారక స్థితికి చేరుకుంది.

ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్న నిందితులు బాధితురాలి వద్ద ఉన్న బంగారు పుస్తెలతాడు, బంగారు ఉంగరం, బంగారు చెవిదిద్దులు మరియు మొబైల్ ఫోన్‌ను దొంగిలించి అక్కడి నుండి పరారయ్యారు.

ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు మట్వాడ పోలీస్ స్టేషన్‌లో జతీ.చీశీ.537/2026 ఖ/రా 123, 318(4), 303(2) తీ/ష 3(5) దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**దర్యాప్తు నిందితుల అరెస్ట్**

దర్యాప్తులో భాగంగా సాంకేతిక మరియు ఇతర ఆధారాలను సేకరించిన పోలీసులు నిందితుల కదలికలపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో అందిన సమాచారం మేరకు ములుగు రోడ్ జంక్షన్ వద్ద ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు.

అరెస్ట్ చేసిన నిందితులు
పెండెల కిషన్ --ూ1
పల్లె సాయి శివ --ూ2
ఆకరపు శివకుమార్ ఏ లడ్డు --ూ3

నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న సొత్తు
1.975 గ్రాముల బంగారు ఉంగరం
2.200 గ్రాముల బంగారు చెవిదిద్దులు
26.100 గ్రాముల బంగారు పుస్తెలతాడు
2.420 గ్రాముల రెండు పుస్తెలు
0.680 గ్రాముల రెండు గుండ్లు
ఒక ూాూ మొబైల్ ఫోన్

స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు మరియు మొబైల్ ఫోన్ విలువ సుమారు రూ.1,80,000/- నిందితులను అరెస్ట్ చేసి, తదుపరి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

**ప్రజలకు విజ్ఞప్తి:**

తెలియని వ్యక్తుల మాటలు నమ్మి వారితో ఒంటరిగా వెళ్లడం, వారు అందించే ఆహారం లేదా పానీయాలను స్వీకరించడం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసులకు సమాచారం అందించాలి.
మట్వాడ పోలీస్ స్టేషన్ వరంగల్ సిటీ పోలీస్.

## శివ్వంపేటలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

-తొమ్మిది రోజులపాటు కొనసాగనున్న పూల జాతర





శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (8):

తెలంగాణ ప్రాంతంలో మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే బతుకమ్మ సంబరాలు గురువారం గ్రామాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రమైన శివ్వంపేటలోని పురాతన కోదండరామస్వామి ఆలయ ప్రాంగణంలో మహిళలు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను ఏర్పాటు చేసి ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. బతుకమ్మల చుట్టూ తిరుగుతూ సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ,ఆటలు ఆడుతూ మహిళలు సందడి చేశారు.

గ్రామాల్లో బతుకమ్మ వేడుకలతో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి ఆలయాలు,కూడళ్ల వద్ద సామూహికంగా వేడుకల్లో పాల్గొన్నారు.రానున్న తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబరాలు కొనసాగడంతో గ్రామాల్లో పూల జాతర సందడి నెలకొననుంది.

## కోదాడలో జల్ల జనార్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా 'సేవా సంకల్ప అభియాన్'



**కోదాడ** : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ×'సేవా సంకల్ప అభియాన్'×లో భాగంగా కోదాడలో పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.జల్ల జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రక్తదాన శిబిరంతో పాటు వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. అలాగే ఆజాద్‌నగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్‌లో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి, సేవా భావం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోదీ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజంలోని అన్ని వర్గాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, దేశభక్తి, సామాజిక చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.

# దేశం 5జీ-రీచ్‌అవుట్ భవిష్యత్తు వైపు పయనిస్తోంది



‘డిజిటల్ ఇండియా’ కార్యక్రమం టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తెచ్చే దిశగా జరిగిన ఒక ప్రధాన ప్రయత్నంగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. సాంకేతికత అనేది డిజిటల్ అంతరాన్ని తగ్గించి, కేవలం వనరులు ఉన్న కొద్దిమందికే పరిమితం కాకుండా సమాజంలోని ప్రతీ ఒక్కరికీ అందాలనేదే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ పరివర్తనలో మొబైల్ ఫోన్‌ను కేంద్ర బిందువుగా మార్చడం ద్వారా సాధారణ పౌరులకు కూడా అత్యాధునిక సాంకేతికత అందుబాటులోకి వచ్చిందని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలోని యశోభూమిలో జరిగిన పదో ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ)లో ఈ మేరకు ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

“డిజిటల్ అంతరం రూపంలో దేశం పెద్ద సవాలును ఎదుర్కొంటోంది. గత 10-12 ఏళ్లుగా మొబైల్ ఫోన్ ఆధునిక సమాచార సాధనంగానే కాకుండా, సుపరిపాలనకు ఒక ముఖ్య సాధనంగా కూడా ఆవిర్భవించింది. మొబైల్ ఫోన్ డిజిటల్ ఇండియా దార్శనికతకు కేంద్ర బిందువుగా నిలిచింది. సాంకేతికతను అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం టెలికాం రంగంలో సంస్కరణలు చేపట్టింది. ఆ రంగంలో మౌలిక సదుపాయాలను విస్తరించింది. మొబైల్ ఫోన్లు, ఇతర టెలికాం హార్డ్‌వేర్‌లు దేశంలోనే తయారయ్యేలా చూడటంపై దృష్టి సారించింది. దేశంలోని ప్రతి జిల్లాకు 5జీ కనెక్టివిటీ చేరుకుంది. ప్రస్తుతం 5.5 లక్షలకు పైగా బేస్ స్టేషన్లు ఈ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నాయి. 2022తో పోలిస్తే మొబైల్ ఇంటర్నెట్ వేగం పది రెట్లు పెరిగింది. దేశం 5జీ-రీచ్‌అవుట్ భవిష్యత్తు వైపు పయనిస్తోంది. “

**‘మొబైల్ ఫోన్ సుపరిపాలనకు కీలకంగా మారింది’**

ప్రభుత్వ పథకాల పంపిణీలో మొబైల్ ఫోన్లు, డిజిటల్ కనెక్టివిటీ పోషిస్తున్న పాత్రను ప్రధాని మోదీ ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డీబీటీ) ద్వారా రూ.50 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు బదిలీ అయ్యాయని అన్నారు. ఆ డబ్బు తప్పుడు చేతుల్లోకి వెళ్లకుండా నివారించడం ద్వారా సుమారు రూ.5 లక్షల కోట్లు ఆదా చేశామని వివరించారు. వందలాది ప్రభుత్వ సేవలు ఇప్పుడు మొబైల్ ఫోన్లలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ పథకాల నగదు నేరుగా లబ్ధిదారుల మొబైల్ ఫోన్లకు లింక్ అయిన బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ అవుతున్నాయని వెల్లడించారు.

“ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా లబ్ధిదారుల మొబైల్ ఫోన్లకు లింక్ అయిన బ్యాంకు ఖాతాలకు రూ. 50 లక్షల కోట్లు చేరాయి. తత్ఫలితంగా సుమారు రూ.5 లక్షల కోట్లు ఆదా అయ్యాయి. ఈ మొత్తం తప్పుడు చేతుల్లోకి వెళ్లకుండా నివారించాం. ఇలాంటి అవకతవకలను అరికట్టే ప్రయత్నాలను కొనసాగించడానికి నేను కట్టుబడి ఉన్నాను. పీఎం కిసాన్ కింద రూ. 4 లక్షల కోట్లను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేశాం. ఈ డబ్బు వారి ఖాతాలో జమ అయినప్పుడు రైతుల మొబైల్ ఫోన్‌లకు నోటిఫికేషన్ వస్తుంది. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను గతంలో పొందలేని కోట్లాది మంది చిన్న రైతులకు ఈ డబ్బు అందింది. మొబైల్ ఫోన్ ఇకపై కేవలం సమాచార మార్పిడి లేదా చాటింగ్ సాధనం మాత్రమే కాదు. ఇది పౌరులకు తక్కువ ప్రయాణం, తక్కువ నిరీక్షణ, తక్కువ ఖర్చు, ఎక్కువ సౌకర్యాన్ని కల్పించింది” అని మోదీ వ్యాఖ్యానించారు.

టెలికాం రంగంలో భారత్ సాధించిన ప్రగతిలో ఇండియా మొబైల్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని మోదీ అన్నారు. గత కొన్నేళ్లుగా ఈ వేదిక దేశ ప్రగతిని, దాని ఆకాంక్షలను ప్రతిబింబించే ఒక వేదికగా ఆవిర్భవించిందని అభిప్రాయపడ్డారు. గత దశాబ్ద కాలంలో దేశ టెలికాం మౌలిక సదుపాయాల విస్తరణను కూడా ప్రధాని ప్రముఖంగా ప్రస్తావించారు. ఇందులో భాగంగా మారుమూల ప్రాంతాలలో సెల్ టవర్ల ఏర్పాటు, ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్‌ల విస్తరణ, డేటా మరింత అందుబాటులోకి రావడం వంటి అంశాలను వివరించారు.

**ఆ మోసాలపై వరల్డ్‌వైడ్ ఫ్రేమ్‌వర్క్ ఉండాలి : మోదీ**

సైబర్ మోసాలు, డీప్‌ఫేక్‌లు, డిజిటల్ నేరాలను ఎదుర్కోవడానికి ప్రపంచవ్యాప్త చట్రం (ఫ్రేమ్‌వర్క్) కావాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. డిజిటల్ మోసాలు దేశ సరిహద్దులను దాటాయని, అందుకే సంబంధిత వర్గాలన్నీ సమన్వయంతో పనిచేయాలని కోరారు. డిజిటల్ మోసాలను అరికట్టడానికి ప్రభుత్వాలు, టెక్నాలజీ కంపెనీలు, టెలికాం ఆపరేటర్లు, ఆర్థిక సంస్థలు యంత్రాంగాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజల నమ్మకాన్ని పొందినప్పుడే టెక్నాలజీ విస్తృత స్థాయికి చేరుకోగలదని అభిప్రాయపడ్డారు.

**ఐఎంసీపై సింధియా ప్రశంసలు**

భారత్‌కు ప్రపంచ సాంకేతిక ఆశయాలను ముందుకు నడిపించడానికి అవసరమైన మానవ వనరులు (మ్యాన్‌పవర్, చలనశీలత(మొబిలిటీ), దృక్పథం(మైండ్‌సెట్) ఉన్నాయని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అభిప్రాయపడ్డారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) దేశ సాంకేతిక సామర్థ్యాలను ప్రపంచానికి ప్రదర్శించే వేదికగా పరిణామం చెందాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అత్యంత తక్కువ ధరకే డేటా అందిస్తున్న దేశాల్లో భారత్ ఒకటిగా ఉందని అన్నారు. బ్రాడ్‌బ్యాండ్ చందాదారుల సంఖ్య దశాబ్దం క్రితం కేవలం 6 కోట్లు ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య 110 కోట్లు దాటిందని చెప్పారు.

# చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతాం



స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ ఆశీస్సులతో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కాంగ్రెస్ ఎంపీలు స్పష్టం చేశారు. జజుజ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ ఆందోళన ఆగదని తేల్చి చెప్పారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో కలిసి దాదాపు 300 మంది ఉభయ సభల ఎంపీలు బస్సులో రాజ్ ఘాట్‌కు వెళ్లారు. జాతిపిత మహాత్మా గాంధీ స్మారకం వద్ద ఒక్కొక్కరుగా నివాళు లర్పించారు. ఢిల్లీలో శుక్రవారం పెద్ద ఎత్తున ఆందోళన చేయనున్నట్టు తెలిపారు.

అంతకుముందు మాట్లాడిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఓట్ల దొంగతనం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, యువత సమస్యలన్నీ ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని చెప్పారు. జవహర్ లాల్ నెహ్రూ, మహాత్మా గాంధీ, వల్లభ్ భాయ్ పటేల్ వంటి మహానాయకులు సాధించి పెట్టిన స్వేచ్ఛను, ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం లాక్కుంటోందని ఆరోపించారు. లోక్?సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తమను రెండు రోజులుగా నిరసన తెలపకుండా అడ్డుకున్నారని, మొదటి రోజు ఎన్నికల సంఘం వద్ద, బుధవారం జంతర్ మంతర్ వద్ద అడ్డుకుని దాడులు చేశారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రహోంమంత్రి అమిత్ షా, జజుజ జ్ఞానేష్ కుమార్, మోహన్ భగవత్ లు నేరపూరిత కుట్ర ద్వారా రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఓట్లను దొంగిలించి దేశాన్ని హైజాక్ చేశారని, త్వరలోనే ఆ నలుగురిని చట్టం ముందుకు తెస్తామన్నారు.

“రాజ్యసభ, లోక్‌సభలకు చెందిన సుమారు 300 మంది ఎంపీలు శాంతియుతంగా నిరసన తెలపాలని భావిస్తున్నారు. రెండు రోజులుగా మమ్మల్ని నిరసన చేయనివ్వకుండా అడ్డుకుంటున్నారు. మొదటి రోజు, మమ్మల్ని ఎన్నికల సంఘం కార్యాలయం బయట అడ్డుకున్నారు. ఆ తర్వాత, జంతర్ మంతర్ వద్ద నిరసన తెలపాలని మేము భావించాము. బుధవారం మీరు చూసినట్లుగా, మమ్మల్ని అక్కడ కూడా అడ్డుకున్నారు. మా వాళ్లపై దాడులు చేశారు. మా వాళ్లను కొట్టారు. వాళ్లకు శిక్ష పడుతుంది. ఇది మా హామీ. వాస్తవం ఏమిటంటే నరేంద్ర మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్, మోహన్ భగవత్?లు ఒక నేరపూరిత కుట్ర ద్వారా దేశాన్ని హైజాక్ చేశారు. రాజ్యాంగాన్ని నాశనం చేశారు. ఓట్లను దొంగిలించారు. దీనిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ప్రతిపక్షంగా మేము హామీ ఇస్తున్నాం. వారిని న్యాయస్థానం ముందు నిలబెడతాం. ఈ నలుగురిని చట్టం ముందు నిలబడటాన్ని మీరు చూస్తారు.”

**రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అపాయింట్‌మెంట్ కోరిన ఇండీ కూటమి**

ప్రతిపక్ష ఎంపీలు శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలవనున్నారు. అందుకోసం అపాయింట్‌మెంట్ తీసుకున్నారు. ఆ సమయంలో ఎన్నికల సంఘంపై వస్తోన్న ఆరోపణలకు సంబంధించి వినతి పత్రం సమర్పించనున్నారు. ఇందులో పాల్గొనేందుకు బంగాల్ మాజీ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు.

**‘చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతాం’**

ఇదిలా ఉండగా, సీఈసీకి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టిన ఇండీ కూటమి ఎంపీలు పట్ల దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలపై మధ్యప్రదేశ్ కాంగ్రెస్ గురువారం భోపాల్‌లో ఆందోళన నిర్వహించింది. వ్యాపమ్ స్క్వేర్ నుంచి బోర్డ్ ఆఫీస్ స్క్వేర్ వరకు కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. “ఓటును కాపాడండి, దేశాన్ని కాపాడండి” అనే నినాదంతో భోపాల్ నగర జిల్లా కాంగ్రెస్ కమిటీ నిర్వహించిన ఈ నిరసనలో సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ సహా పలువురు పాల్గొన్నారు. ఓటు హక్కును కాపాడుకునేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో తమ చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతామని తెలిపారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

మీ వార్త అక్టోబర్ 8 సూర్యాపేట జిల్లా ప్రతినిధి :

**సూర్యాపేట జిల్లా కేంద్రం, విద్యానగర్:** విద్యానగర్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కళాశాల ప్రాంగణంలో విద్యార్థినులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చేరి ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ ఆనందంగా గడిపారు. దీంతో కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. విద్యార్థినుల ఉత్సాహం, ఆటపాటలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ గా మానస, మాట్లాడుతూ.. విద్యార్థినులంతా ఒకచోట చేరి, అధ్యాపకులతో కలిసి ఆటపాటలతో బతుకమ్మ సంబరాలను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను కూడా తెలుసుకుని వాటిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.



కళాశాలలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థినుల్లో ఐక్యత, సోదరభావం పెంపొందడంతో పాటు మన సంప్రదాయాల పట్ల మరింత అవగాహన కలుగుతుందని ప్రిన్సిపల్ గా మానస, తెలిపారు. బతుకమ్మ వేడుకల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు.

## సీఈసీ, కమిషనర్ల నియామకాలు రద్దు చేయాలి.. సుప్రీంకోర్టులో పిటిషన్



దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్న తరుణంలో, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ నియామకానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయనతో పాటు మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్ల నియామకాలను సవాలు చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి నియామకాలను రద్దు చేయాలని పిటిషనర్ కోరారు. ఎన్నికల కమిషనర్ల నియామకం ప్రక్రియకు సంబంధించి తీసుకువచ్చిన 2023 చట్టాన్ని సైతం ఈ పిటిషన్‌లో సవాలు చేశారు. ముఖ్యంగా కమిషనర్లను ఎంపిక చేసే కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని (సీజేఐ) తొలగించడాన్ని పిటిషనర్ తీవ్రంగా తప్పుబట్టారు. మరోవైపు, ‘సర్’ ప్రక్రియను రద్దు చేయాలని, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ పాల్గొన్నారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా ఒక్కటే తమ అంతిమ లక్ష్యం కాదని, ఆయన స్థానంలో మరొకరు వచ్చినా మార్పు ఉండదని, అందుకే ఆ వివాదాస్పద ప్రక్రియనే పూర్తిగా రద్దు చేయాలని నిరసనకారులు స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవస్థలో సమూల ప్రక్షాళన జరగాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీ నుంచి సీజేపీ, వివిధ విద్యార్థి సంఘాలు సుదీర్ఘ పోరాటాలకు పిలుపునిచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఢిల్లీ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా భారీగా పోలీసు, భద్రతా బలగాలను మోహరించేందుకు సిద్ధమవుతోంది.

## సుప్రీంకోర్టు క్షమాగుణం వల్లే దేశంలో నేరాలు



మరణశిక్షలను జీవిత ఖైదుగా మార్చే విషయంలో సుప్రీంకోర్టు క్షమా గుణం వల్లే దేశంలో నేరాలు పెరుగుతున్నాయని, దీనికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకాలని దేశ అత్యున్నత న్యాయస్థానం జడ్జి జస్టిస్ దీపాంకర్ దత్తా వ్యాఖ్యానించారు. గతంలో హత్య కేసుల్లో శిక్షలు ‘అరుదైన వాటిలో అత్యంత అరుదైన’ సిద్ధాంతం ఆధారంగా ఉండేవని అన్నారు. ఎందుకంటే ఆ రోజుల్లో హత్యలు చాలా అరుదుగా జరిగేవని, కానీ ప్రస్తుత రోజుల్లో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మర్డర్ కేసులో మరణశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చుకున్న ఒక ఖైదీని ముందస్తుగా విడుదల చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షీల్ నాగులతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ దత్తా ఈ వ్యాఖ్యలు చేశారు.

**‘క్షమా గుణానికి ఎక్కడో ఒక చోట ఎండ్ కార్డ్ పడాలి’**

‘సుప్రీంకోర్టు క్షమాగుణం వల్లే దేశంలో నేరాలు పెరుగుతున్నాయి. దీనికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకాల్సిన అవసరం ఉంది. ఒక తండ్రి తన సొంత పెద్ద కుమార్తెపై అత్యాచారం చేసి, ఆమెను హత్య చేశాడు. ఆ కేసులో అతడి భార్య ఇచ్చిన సాక్ష్యం ఆధారంగా నిందితుడికి జీవిత ఖైదు పడింది. కొన్నేళ్ల తర్వాత ఆ నిందితుడు పెరోల్‌పై బయటకు వచ్చి తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినందుకు పగతో భార్యను (చిన్న కూతురి కళ్ల ముందే) దారుణంగా హత్య చేశాడు. చిన్న కుమార్తె ఇచ్చిన సాక్ష్యం ఆధారంగా అతడికి కోర్టు మరణశిక్ష విధించింది. అయితే, ఆ నిందితుడు చిన్న కూతురిని చంపలేదనే కారణంతో సుప్రీంకోర్టు అతడి మరణశిక్షను కాస్త మళ్లీ జీవిత ఖైదుగా తగ్గించింది. అందుకే సుప్రీంకోర్టు క్షమించే గుణానికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకాల్సిందే’ అని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ దత్తా పేర్కొన్నారు.

**విద్యాసంస్థల పరిసరాల్లో బీట్ పెట్రోలింగ్?ను పెంచాలి : సుప్రీంకోర్టు**

మరోవైపు, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో ఇటీవల కాలంలో జరిగిన అత్యాచార ఘటనలపై సుమోటోగా విచారిస్తున్న సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేశ రాజధాని ఢిల్లీలో నేరాలను గుర్తించడం, నివారించే అవసరాన్ని వివరించింది. ముఖ్యంగా విద్యాసంస్థల పరిసరాల్లో బీట్ పెట్రోలింగ్‌ను పెంచాలని ఢిల్లీ పోలీసులు, రవాణా శాఖ, స్థానిక పరిపాలన యంత్రాంగానికి ఆదేశించింది. అలాగే ప్రజా రవాణా వాహనాల డ్రైవర్లు, సహాయకులను కఠినంగా తనిఖీ చేయాలని సూచించింది. అవసరమైన అనుమతులు లేకుండా పనిచేస్తున్న అనధికార మద్యం దుకాణాలు, సంస్థలను గుర్తించి చట్ట ప్రకారం వాటిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. జస్టిస్ జె.బి. పార్దివాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణను నవంబర్ 16కు వాయిదా వేసింది.

**‘గుండాల గుండెల్లో వణుకు పుట్టాలి’**

కాగా, ఈ కేసు విచారణ సందర్భంగా మహిళలపై నేరాలకు సంబంధించి ఇటీవలే దేశ అత్యున్నత న్యాయస్థానం ఘాటు వ్యాఖ్యలు చేసింది. నేరాలకు పాల్పడే గూండాల మనసుల్లో భయం సృష్టించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ముఖ్యంగా ఢిల్లీలోని కొన్ని సున్నితమైన ప్రాంతాల్లో మహిళలకు భద్రత లేదనే భావన ఉందని పేర్కొంది. ఢిల్లీలో అసాంఘిక శక్తులు లైంగిక నేరాలకు పాల్పడకుండా నిరోధించడానికి కఠినమైన చర్యలు, మరింత పటిష్టమైన పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలని ఢిల్లీ పోలీసులను కోరింది. మహిళలు, బాలికలపై లైంగిక నేరాలకు పాల్పడే సామాజిక వ్యతిరేక శక్తులను నిరోధించడానికి ఢిల్లీలో మరింత కఠినమైన, పటిష్టమైన పోలీస్ వ్యూహం అవసరమని స్పష్టం చేసింది. దేశ రాజధాని నగరమైన ఢిల్లీలో నేరాలను అరికట్టడం అత్యవసరమని చెప్పింది. క్షేత్రస్థాయిలో పోలీసు వ్యవస్థను బలోపేతం చేయాలని, నేరాలకు పాల్పడటానికి ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందనే భావన నేరస్థుల్లో కలిగించాలని సూచించింది.

# జూరాల కాలువకు నీరొదిలిన రైతులపై కేసు

-మొదటిపేజీ తరువాయి

అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో సెప్టెంబర్ 19న ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్? ధ్వంసం చేసి బలవంతంగా నీటిని విడుదల చేసుకున్నారు. దీంతో ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడంతో పాటు అధికారుల విధులకు ఆటంకం కలిగించారంటూ ప్రాజెక్ట్? నీటి పారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సమీవుల్లా అమరచింత ఠాణాలో ఫిర్యాదు చేశారు.

**కారకులపై చర్యలు తీసుకోవాలి**

ఆరేపల్లి, మూలమల్ల, క్యాతెపల్లి తదితర గ్రామాల రైతులు భారీగా గుమిగూడి జూరాల ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్ యాక్సెస్ డోర్లు, సెక్యూరిటీ ఫాస్టెనింగ్‌లు సైతం పగులగొట్టినట్లు డీఈఈ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కంట్రోల్ యూనిట్‌లోకి అనుమతి లేకుండా చొరబడి లెఫ్ట్ కెనాల్ గేట్లను బలవంతంగా ఎత్తి, నీటిని విడుదల చేయడంతో దాని స్క్రూరాడ్లు వంగిపోయినట్లు తెలిపారు. ప్రజా ఆస్తులను ధ్వంసం చేసినందుకు కారకులపై తగిన చర్యలు తీసుకోవాలని డీఈఈ తన ఫిర్యాదులో వెల్లడించారు. ఈ మేరకు ప్రాపర్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు అమరచింత ఎస్సై పార్వతి తెలిపారు. అలాగే జూరాల ప్రాజెక్టు నుంచి నీరు వదలాలంటూ సెప్టెంబర్ 21న నిరసన చేపట్టిన బీఆర్?ఎస్, బీజేపీ నేతల పైన కూడా కేసులు నమోదయ్యాయి.

**రైతులపై కేసులు పెట్టడం పరిపాటిగా మారింది**

రైతులపై కేసులు నమోదు చేయడాన్ని బీఆర్?ఎస్? నేత హరీశ్?రావు తీవ్రంగా తప్పుబట్టారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్? ఖాతాలో పోస్ట్? చేశారు. కాంగ్రెస్? పాలనలో అన్నదాతల చేతులకు బేడీలు వేయడం, కేసులు పెట్టడం పరిపాటిగా మారడం సిగ్గుచేటని విమర్శించారు. ఇలా కేసులు పెట్టించడం ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని




విమర్శించారు. అధికార నేతల చేతగానితనం వల్లే ఈరోజు రాష్ట్రంలో పంటలకు నీళ్లు అందక ఎండిపోతున్న దుస్థితి నెలకొందని ఆయన ఆరోపించారు.

**తప్పు ప్రభుత్వానిదైతే, శిక్ష రైతులకా?**

కడుపు మండిన రైతన్న రోడ్డెక్కి నిలదీస్తే అక్రమ కేసులు బనాయిస్తారా? అంటూ హరీశ్?రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పోలీసులను ప్రయోగించి భయభ్రాంతులకు గురి చేయడం పాలకుల దుర్మార్గం, అన్యాయం అంటూ ధ్వజమెత్తారు. కృష్ణా నదిలో నీటి ప్రవాహాలు ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయకుండా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించిందని ఆరోపణలు చేశారు. నీళ్లను ఒడిసి పట్టకుండా రాష్ట్రానికి జల ద్రోహం చేసిందన్నారు. తప్పు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తే, శిక్ష రైతులు అనుభవించాలా అని నిలదీశారు.

**కేసులు వాపస్ తీసుకోవాలి**

రాష్ట్రవ్యాప్తంగా సాగునీరు, కరెంట్ లేక రైతులు ఆందోళనలు చేస్తుంటే పరిష్కరించాల్సింది పోయి అక్రమ కేసులు పెడతారా అంటూ పాలక నేతలపై హరీశ్?రావు మండిపడ్డారు. ఇది ప్రజా పాలనా? లేక ప్రజా పీడనా అంటూ దుయ్యబట్టారు. రైతులపై పెట్టిన కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. రైతు వ్యతిరేక చర్యలు ఇలాగే కొనసాగిస్తే, పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హరీశ్?రావు హెచ్చరించారు.

# నవంబరు 9న తుది జాబితా

**హైదరాబాద్:** తెలంగాణ వ్యాప్తంగా కొత్తగా ఓటు కోసం 4,88,417 మంది, ఎన్ఆర్ఐలు 6వేల మంది దరఖాస్తు చేసుకున్నారని సీఈవో కార్యాలయం తెలిపింది. చిరునామా, ఇతర వివరాల మార్పు కోసం 5,04,782 దరఖాస్తు చేసుకున్నారని ప్రకటించింది. ఓటు తొలగింపు కోసం 24,323 ఫారం-7లు అందాయని పేర్కొంది. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు నిన్నటితో ముగిసింది. నవంబరు 5 వరకు దరఖాస్తులను పరిష్కరించి.. నవంబరు 9న తుది జాబితాలో ప్రచురిస్తారు.

హైదరాబాద్ జిల్లాలో ఓటు తొలగింపు కోసం 6,335 ఫామ్-7లు వచ్చినట్లు సీఈవో కార్యాలయం ప్రకటించింది. నగరంలో భారీగా బోగస్ ఫామ్‌లు దరఖాస్తు చేశారని కొన్ని రోజులుగా రాజకీయ వివాదం కొనసాగుతోంది. వివాదం నెలకొన్న ముషీరాబాద్ నియోజకవర్గంలో 151 ఫామ్-7లు రాగా... అందులో 87 తొలగించినట్లు సీఈవో కార్యాలయం తెలిపింది. గోషామహల్‌లో 222 దరఖాస్తులు రాగా 87 తొలగించారు. హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో కలిపి 6,335 ఫామ్-7లు అందగా.. ఇప్పటి వరకు 2,066 తొలగించారు. మరోవైపు కొత్తగా ఓటు నమోదు కోసం రాష్ట్రంలో అత్యధిక ఫామ్-6లు హైదరాబాద్ జిల్లాలోనే వచ్చినట్లు సీఈవో కార్యాలయం వెల్లడించింది.

ఇటీవల హైదరాబాద్ జిల్లాలో ఓటు తొలగింపు కోసం అందించే ఫారం-7ల బోగస్ పత్రాల కట్టలు లభ్యమవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపింది. అయితే ఇవాళ రాష్ట్ర ఎన్నికల కార్యాలయం (ఎస్?ఈవో) రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ఫారం-7లపై స్పష్టతనిచ్చింది. ఇందులో భాగంగా హైదరాబాద్ జిల్లా పరిధిలోని 15 నియోజకవర్గాల నుంచి 6,335 ఫారం-7లు వచ్చినట్లు ఎస్ఈవో ప్రకటించింది. ముషీరాబాద్ నియోజకవర్గంలో 151 ఫారం-7లుగా రాగా, అందులో 87 తొలగించినట్లు తెలిపింది. గోషామహల్‌లో 222 ఫారం-7లకు గానూ 87 తొలగించినట్లు ఎన్నికల కార్యాలయం స్పష్టం చేసింది.



**ఓటు కోసం 4,127 ఎన్ఆర్ఐల దరఖాస్తులు**

హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 6,335 ఫారం-7లు అందగా, ఇప్పటి వరకు 2,066 తొలగించారు. మరోవైపు రాష్ట్రంలో కొత్తగా ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన ఫారం-6లు అత్యధికంగా హైదరాబాద్ జిల్లా నుంచే వచ్చినట్లు ఎస్?ఈవో వెల్లడించింది. ఈ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో కొత్త ఓటు కోసం మొత్తంగా 1,93,135 దరఖాస్తులు రాగా, అందులో ఇప్పటి వరకు 29,226 అప్లికేషన్లను ఆమోదించింది. ఈ ప్రాంతం నుంచి 4,127 ఎన్ఆర్ఐలు కూడా కొత్త ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఎస్?ఈవో వెల్లడించింది. దీంతో పాటు? జిల్లా పరిధిలో అడ్రస్, ఇతర వివరాల మార్పు కోసం 1,44,495 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపింది.

**నవంబరు 9న తుది జాబితా**

ఇక రంగారెడ్డి జిల్లాలో 74,375 ఫారం-6లు, 2,223 ఫారం-7లు, 68,002 ఫారం-8లు అందాయి. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో కొత్త ఓటు కోసం 64,167, ఎన్ఆర్ఐల నుంచి 561, ఓటు తొలగింపు కోసం 1,749, వివరాల మార్పు కోసం 65,376 అప్లికేషన్లు వచ్చినట్లు రాష్ట్ర ఎన్నికల కార్యాలయం వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 4,88,417 ఫారం-6లు, ఎన్ఆర్ఐల నుంచి 6,270, ఓటు తొలగింపు కోసం 24,323 ఫారం-7లు, వివరాల మార్పు కోసం 5,04,782 ఫారం-8లు వచ్చినట్లు తెలిపింది. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు బుధవారంతో ముగియగా, నవంబర్ 5 వరకు దరఖాస్తులను పరిష్కరించి నవంబరు 9న తుది జాబితాలో ప్రచురిస్తారు.

# వచ్చేది మరో ఎండాకాలమే!

రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. సాధారణం కన్నా 3 నుంచి 5 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. దీంతో ఉక్కపోత వాతావరణం నెలకొని జనం అసౌకర్యానికి గురవుతున్నారు. రాబోయే రోజుల్లో వాతావరణ పరిస్థితులు ఈ విధంగానే కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు. అలాగే తెలంగాణ నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రారంభమైందన్నారు. ఇవాళ ఉత్తర, మధ్య తెలంగాణ నుంచి నిష్క్రమించిన నైరుతి రుతుపవనాలు, రేపటికల్లా పూర్తిస్థాయిలో తిరోగమనమవుతాయని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం బలమైన అల్పపీడనాలు ఉన్నప్పుడు తప్పిస్తే, మిగితా సమయాల్లో వర్షాలు కురవలేదు. ఎండలు, ఉక్కపోత పెరిగాయి. రానున్న 2 నెలల్లో ఎల్?నినో ప్రభావం మరింత తీవ్రంగా మారనుంది. ఇందులో భాగంగా ఇప్పటి నుంచే సాధారణం కన్నా 3 నుంచి 5 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం ఉంటుంది. అయితే ప్రస్తుతానికి ఉమ్మడి జిల్లాలైన ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్‌లో 35 నుంచి 36 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇవి సాధారణం కన్నా 4 డిగ్రీలు ఎక్కువ. సాధారణంగా నవంబర్, డిసెంబర్‌లో చలికాలం కారణంగా వాతావరణం చల్లబడుతుంది. అయితే ఈసారి ఎల్‌నినో వల్ల శీతాకాలంలోనూ సాధారణం కన్నా 3 నుంచి 4 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగానే కొనసాగే అవకాశాలున్నాయి.




దీనివల్ల ఈ ఏడాది చలి తక్కువగానే ఉంటుంది. మరో రెండు నెలల దాకా ఎల్‌నినో ప్రభావం బలంగా ఉండనుందని అంతర్జాతీయ వాతావరణ సంస్థలు చెబుతున్నాయి. క్రమంగా 6 నెలల నుంచి ఎలా పెరుగుతూ వచ్చిందో, తగ్గడానికి కూడా అలాగే ఎక్కువ సమయం తీసుకునే అవకాశం ఉంది. సాధారణంగా రుతుపవనాల సమయాల్లో గాల్లో తేమ ఎక్కువగా ఉండటం వల్ల ఉక్కపోతగా అనిపిస్తుంది. దీనికి ఈసారి అధిక ఉష్ణోగ్రతలు తోడవ్వడంతో మరింత తీవ్రంగా మారి ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

సెప్టెంబరు 19 నుంచే దేశంలో నైరుతి రుతుపవనాలు తిరుగుముఖం పట్టాయి. ముఖ్యంగా ఉత్తర రాష్ట్రాల నుంచి నిష్క్రమిస్తూ ఇవాళ మన రాష్ట్రంలో తిరోగమనం అవుతున్నట్లు తెలుస్తోంది.

రానున్న 4 నుంచి 5 రోజుల వరకు ఎలాంటి వర్ష సూచన కనిపించడం లేదు. తేమ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సాయంత్రం వేళ మేఘావృత్తమై తేలిక పాటి జల్లులు మాత్రమే కురిసే అవకాశం ఉంటుంది.

ఇక నైరుతి రుతుపవనాలు పూర్తి స్థాయిలో నిష్క్రమించిన తర్వాత ఈశాన్య రుతుపవనాలు ప్రవేశిస్తాయి. అయితే ఈ రుతుపవనాల ద్వారా ప్రధానంగా తూర్పు కోస్తా ప్రాంతాల్లో తప్పితే మన రాష్ట్రంలో పెద్దగా వానలు పడే అవకాశం ఉండదు. ఒకవేళ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి వర్షాలు కురిసే అవకాశం ఉన్నా, 7 రోజుల ముందే ప్రకటిస్తాం.

## ఓటమి భయంతోనే బీజేపీ కుట్ర



-మొదటిపేజీ తరువాయి

దేశాన్ని రెండు వర్గాలుగా విభజిస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. సుమారు 13 కోట్ల మంది పౌరుల ఓట్లను తొలగిస్తే, అది ప్రపంచంలోనే అతిపెద్ద ఓటు హక్కు హరణ ప్రక్రియ అవుతుందని రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. "1952 నుంచి జరిగిన ప్రతి ఎన్నికలో ఓటర్ల సంఖ్య పెరిగింది. కానీ ఇప్పుడు, రాబోయే ఎన్నికల్లో దేశంలో మొత్తం ఓటర్ల సంఖ్య తగ్గే విచిత్రమైన పరిస్థితిని సృష్టిస్తున్నారు. అయితే, దీనికి భారత ప్రజలు అంగీకరించరు," అని ఆయన స్పష్టం చేశారు. ఈ పోరాటం కేవలం కాంగ్రెస్ లేదా ఇండియా కూటమిది మాత్రమే కాదని, దేశ భవిష్యత్తుకు సంబంధించినదని ఆయన అన్నారు. బ్రిటిష్ వారి 'విభజించు-పాలించు' ఎత్తుగడలతో ప్రధాని మోదీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆరోపించారు. "ఈ రోజు ప్రజల ఓట్లను చట్టవిరుద్ధంగా లాక్కుంటే, రేపు వారి రిజర్వేషన్లు, ప్రాథమిక హక్కులను కూడా లాక్కుంటారు. బీజేపీ వెంటనే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, ప్రతి పౌరుడి ఓటు హక్కును పునరుద్ధరించాలి. లేదంటే ఆ పార్టీ భారత రాజకీయ చరిత్రలో చెత్తబుట్టలో కలిసిపోతుంది," అని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

ప్రధాని నరేంద్ర మోదీ ఎలక్షన్ కమిషన్‌ను సైమన్ కమిషన్‌లాగా ఉపయోగించే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఆనాడు భగత్ సింగ్ పోరాటం చేస్తే, ఈనాడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ పేద ప్రజల తరఫున ఉద్యమం చేస్తున్నారని కొనియాడారు. సర్? వివాదం నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో మూడు రోజులుగా దిల్లీ దద్దరిల్లుతోంది. గురువారం కూడా విపక్ష ఎంపీలు భారీ నిరసనలు చేపట్టారు. రాహుల్ గాంధీతో పాటు రేవంత్ రెడ్డి నిరసనలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

**అవేవీ చెల్లవని ఇప్పుడు ఈసీని ప్రయోగిస్తున్నారు**

ఇది కాంగ్రెస్ సమస్య కాదని, దేశ ప్రజలు సమస్య అని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ సమస్యకు కారణమైన సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, నరేంద్ర మోదీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మతం, భాష, ప్రాంతాల పేరు మీద చిచ్చురేపి ఎన్నికల్లో నెగ్గడానికి ఇన్ని రోజులు ప్రయత్నం చేశారని విమర్శించారు. ఆ తర్వాత ఈడీ, సీబీఐ, కేంద్ర ప్రభుత్వం విచారణ సంస్థల చేత ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నం చేసిందని, ఇకపై రాబోయే ఎన్నికల్లో ఈ ప్రయోగాలు ఏవీ చెల్లవని, ఇప్పుడు ఈసీని ప్రయోగిస్తున్నారని సీఎం విమర్శించారు. "ఇది కాంగ్రెస్ సమస్య కాదు. దేశ ప్రజల సమస్య. ఈ సమస్యకు కారణమైన సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి. ప్రధాని నరేంద్ర మోదీ చర్యలు తీసుకోవాలి. గల్లీ నుంచి దిల్లీ వరకూ ప్రజలు నరేంద్ర మోదీకి వ్యతిరేఖంగా పోరాటం చేస్తున్నారు"

**గల్లీ నుంచి దిల్లీ వరకూ పోరాటం**

వచ్చే ఎన్నికల్లో గెలవడానికి ఎస్ఐఆర్?తో 13 కోట్ల ఓట్లు తొలగించడం ద్వారా కేంద్రంలో అధికారం చేపట్టాలని కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని రేవంత్? రెడ్డి విమర్శించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను ఉపయోగించి పేద ప్రజల ఓట్లు తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ దేశంలో 13 కోట్ల ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చి అత్యంత ప్రమాదకరమైన రాజకీయ ఎత్తుగడను ప్రధాని నరేంద్ర మోదీ ప్రయోగిస్తున్నారని అన్నారు. అందుకే గల్లీ నుంచి దిల్లీ వరకూ ప్రజలు నరేంద్ర మోదీకి వ్యతిరేఖంగా పోరాటం చేస్తున్నారని స్పష్టం చేశారు.

## దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయం

-మొదటిపేజీ తరువాయి

దారి తీసింది. నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నుంచి లోక్ భవన్ వరకు కూటమి నేతలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి




శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అజారుద్దీన్, శ్రీధర్ బాబు, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తదితర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు.

**పంజాగుట్ట పీఎస్‌కు తరలింపు**

ఇండీ కూటమి ఆధ్వర్యంలో తలపెట్టిన ర్యాలీ లోక్‌భవన్ వద్దకు చేరుకునే సరికి భద్రతా కారణాల దృష్ట్యా పోలీసులు అప్రమత్తమయ్యారు. బారికేడ్లను ఏర్పాటు చేసి నేతలను ముందుకు వెళ్లకుండా నిలువరించారు. దీంతో పోలీసులకు, ఇండీ కూటమి నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అక్కడ కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో మంత్రులు పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, వేం నరేందర్ రెడ్డి లోక్ భవన్ ఎదుట నడిరోడ్డుపై బైఠాయించి నిరనస తెలిపారు. దీంతో మంత్రులను అదుపులోకి తీసుకుని డీసీఎంలోకి ఎక్కించి పంజాగుట్ట పీఎస్‌కు తరలించారు.

"దేశవ్యాప్తంగా ఓటు హక్కును కాపాడుకోవడానికి ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. రాహుల్ గాంధీ చేస్తున్న నిరసనకు మాతో పాటు దేశంలోని ప్రజలు మద్దతు తెలుపుతున్నారు. వెంటనే బీజేపీ స్పందించి ఓటు హక్కును కోల్పోకుండా తగిన చర్యలు తీసుకోవాలి. సీఈసీ జ్ఞానేశ్ కుమార్?తో రాజీనామా చేయించాలని డిమాండ్ చేస్తున్నాం"

మంత్రుల అరెస్ట్‌తో లోక్‌భవన్ ప్రాంగణం మరింత ఉద్రిక్తంగా మారింది. రాజ్యాంగబద్ధమైన సంస్థలను కేంద్రం నిర్వీర్యం చేస్తోందని, ప్రశ్నించే గొంతులను పోలీసులతో నొక్కేయాలని చూస్తోందని అరెస్ట్? అయిన నాయకులు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆందోళనలు కొనసాగిస్తాం: మహేశ్ గౌడ్**

పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వైఖరిని తప్పుబట్టారు. ఇంత పెద్ద ఎత్తున వ్యతిరేకత వస్తున్నా కూడా పదవిలో కొనసాగడం సరికాదన్నారు. తక్షణమే ఆయన స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేసే పరిస్థితుల్లో కేంద్ర ఎన్నికల సంఘం లేదని ఆరోపించారు. ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని.. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగేలా పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. దిల్లీలో రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ సహా ఇండియా కూటమి నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనను రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఖండించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ ఆందోళనలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## బిజినెస్

### అమెజాన్‌లో మళ్లీ లేఆఫ్స్.. వెయ్యి మంది తొలగింపు.. మొత్తం 30 వేల మందిని తొలగించే యోచన..!




ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ మరోసారి భారీగా ఉద్యోగులను తొలగించింది. ఈసారి ప్రపంచవ్యాప్తంగా వెయ్యిమందికి పైగా ఉద్యోగులను తొలగించినట్లు ప్రకటించింది. భారత్ అమెరికా యూకే సహా పలు దేశాల్లోని రిటైల్ బృందాలపై ఈ లేఆఫ్స్ ప్రభావం పడింది. రానున్న రోజుల్లో దాదాపు 30 వేల మంది ఉద్యోగులను తొలగించాలనే విస్తృత ప్రణాళికలో భాగంగానే ఈ తాజా ఉద్యోగుల కోతలు ఉన్నాయని కంపెనీ వర్గాలు తెలిపాయి. ఈ-కామర్స్ వెబ్‌సైట్‌ను పర్యవేక్షించే 'స్టోర్స్' వ్యాపార విభాగానికి చెందిన ఉద్యోగులను తాజాగా తొలగించినట్లు రాయిటర్స్, బిజినెస్ ఇన్‌సైడర్ నివేదికలు పేర్కొన్నాయి. తమ ప్రాధాన్యతలను మెరుగ్గా చేరుకోవడానికి వీలుగా స్టోర్స్ బిజినెస్‌లో కొన్ని సర్దుబాట్లు చేశామని అమెజాన్ ప్రతినిధి ఒకరు రాయిటర్స్‌కు వివరించారు. అయితే ఎంతమందిని తొలగించారనే కచ్చితమైన సంఖ్యను కంపెనీ వెల్లడించలేదు. మరోవైపు కరోనా మహమ్మారి సమయంలో అవసరానికి మించి ఉద్యోగులను నియమించుకోవడమే ప్రస్తుత తొలగింపులకు కారణమని అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ అన్నారు. కరోనా సమయంలో ప్రజలు ఇళ్లకే పరిమితమై ఎక్కువగా ఆర్డర్లు చేశారని, అది తమకు చాలా ఒత్తిడితో కూడిన కాలమని, అందుకే అవసరానికి మించి ఉద్యోగులను తీసుకున్నామని 'ఫాక్స్ న్యూస్' కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో బెజోస్ పేర్కొన్నారు. కాగా భారత్‌లో 'అమెజాన్ గ్రేట్ ఇండియన్' ఫెస్టివల్ సేల్.. ప్రపంచవ్యాప్తంగా 'ప్రైమ్ బిగ్ డీల్ డేస్' సేల్ ప్రారంభమైన తరుణంలోనే ఈ లేఆఫ్‌లు జరగడం గమనార్హం. మంగళవారం రోజున ఉద్యోగులకు ఈ-మెయిల్ ద్వారా వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు కంపెనీ ఉన్నతాధికారులు సమాచారం అందించారు. దాంతో ప్రభావిత ఉద్యోగులు కంపెనీ అంతర్గత స్లాక్ ఛానెల్‌లో సెవరెన్స్ ప్యాకేజీ, నోటీస్ పీరియడ్, ఇతర అవకాశాలపై చర్చించుకున్నట్లు సమాచారం. ఒకవైపు ఉద్యోగులను తొలగిస్తున్నప్పటికీ మరోవైపు అమెజాన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవుతోంది.

### విమాన ప్రయాణికులకు షాక్.. ఫ్యూయల్ సర్‌ఛార్జీ పెంచేసిన ఎయిరిండియా

టాటా గ్రూప్‌నకు చెందిన ఎయిరిండియా ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులకు షాకిచ్చాయి. దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులపై ఫ్యూయల్ సర్‌ఛార్జీలను పెంచేశాయి. పెరిగిన ధరలు అక్టోబర్ 9 నుంచే అమల్లోకి రానున్నాయి. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలు పెరిగిన నేపథ్యంలో ఎయిరిండియా ఈ నిర్ణయం తీసుకుంది. మరో విమానయాన సంస్థ ఇండిగో సర్‌ఛార్జీలను పెంచిన కొద్దిరోజులకే ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. ఏటీఎఫ్ ధరల పెరుగుదలతో నిర్వహణ వ్యయం భారీగా పెరిగిందని ఎయిరిండియా ఓ ప్రకటనలో తెలిపింది. దూరాన్ని బట్టి దేశీయ విమానాలకు ఫ్యూయల్ సర్‌ఛార్జీ రూ.400 నుంచి రూ.1200 మేర పెంచుతున్నట్లు తెలిపింది. అంతర్జాతీయ విమాన సర్వీసులకు 55 డాలర్ల నుంచి 215 డాలర్ల మేర పెంచుతున్నట్లు ప్రకటించింది. ఇండిగో సంస్థ దూరాన్ని బట్టి దేశీయ విమానాలకు రూ.100 నుంచి రూ.350 మేర సర్‌ఛార్జీ భారాన్ని మోపింది. ఆకాశ ఎయిర్ కూడా: మరో ప్రైవేటు విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్.. దేశీయ విమాన సర్వీసులకు ఫ్యూయల్ సర్‌ఛార్జీ విధానాన్ని తిరిగి తీసుకొచ్చింది. అంతర్జాతీయ విమాన సర్వీసులపై ప్రస్తుతం విధిస్తున్న సర్‌ఛార్జీని మరింత పెంచింది.

## యూపీఐ లావాదేవీలపై ఛార్జెస్ జనవరి నుంచి?.. త్వరలో అధికారికంగా స్పష్టతవచ్చే అవకాశం



యూపీఐ ద్వారా జరిగే రూ.2000పైన లావాదేవీలపై ప్రతిపాదించిన ఛార్జీల అమలును కొన్ని నెలలపాటు వాయిదా వేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. ఇప్పుడు పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తున్నది. దీనిపై త్వరలోనే అధికారికంగా స్పష్టతవచ్చే అవకాశం ఉన్నది. రూ.2,000 కంటే ఎక్కువ విలువైన మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఛార్జీలను అక్టోబర్ 15 నుంచి అమలు చేయాలని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతిపాదించింది. అయితే ఈ గడువును వచ్చే ఏడాది జనవరి వరకు పొడిగించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నది. ఈ నిర్ణయంవల్ల పేమెంట్ కంపెనీలు తమ సాంకేతిక వ్యవస్థలను ఆధునికీకరించుకోవడానికి సమయం దొరుకుంది. అదేవిధంగా పండగల సీజన్‌లో వ్యాపారులపై అదనపు ఛార్జీల భారం పడకుండా ఉంటుంది. కాగా ఆరేళ్లకుపైగా ఎలాంటి రుసుము లేకుండా కొనసాగుతున్న యూపీఐ చెల్లింపులపై ఈ ఛార్జీలను ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఇది వినియోగ దారులకు ప్రత్యక్షంగా వర్తించదు. ఇది వ్యాపారులవైపు నుంచి చెల్లించాల్సిన ఇంటర్‌ఛేంజ్ రుసుము. ప్రస్తుతం దేశంలో 50 కోట్లకుపైగా యూపీఐ వినియోగదారులు ఉన్నారు. ఆగస్టు 2026 లోనే యూపీఐ ద్వారా రూ.29.82 లక్షల కోట్ల విలువైన 2,451 కోట్ల లావాదేవీలు జరిగాయంటే దీని ప్రాధాన్యం అర్థం చేసుకోవచ్చు. అక్టోబర్ 15 నుంచి ఛార్జీల అమలు మొదలుపెడితే అది దసరా, దీపావళి వంటి పండగల వేళ వినియోగదారుల కొనుగోళ్లపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ కీలక సమయంలో రిటైల్ చెల్లింపులకు అంతరాయం కలుగకుండా చూడాలనేది ప్రధాన ఉద్దేశం. అదే సమయంలో ఈ అదనపు గడువులో పేమెంట్ కంపెనీలు తమ సాంకేతిక వ్యవస్థలను మెరుగుపరుచుకోవడానికి, ఛార్జీల భారాన్ని వినియోగదారులపై పడకుండా ఎలా సర్దుబాటు చేయాలో ప్రణాళిక రచించుకోవడానికి సమయం లభించనుంది.

## స్టాక్ మార్కెట్ భారీ పతనం.. ఒక్క రోజే రూ.11 లక్షల కోట్ల సంపద ఆవిరి



భారత్ స్టాక్ మార్కెట్ గురువారం భారీగా పతనమైంది. బీఎస్‌ఈ సెన్సెక్స్ 1,000 పాయింట్లకుపైగా నష్టపోగా, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 371 పాయింట్లు నష్టపోయింది. దీంతో ఇన్వెస్టర్లు ఈ ఒక్కరోజే దాదాపు రూ.11 లక్షల కోట్ల వరకు పోగొట్టుకున్నారు. ఆర్బీఐ రెపో రేట్ పెంపు, రూపాయి బలహీన పడటం, క్రూడాయిల్ ధర పెరగడం వంటివన్నీ మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపాయి. ట్రేడింగ్ ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. బీఎస్‌ఈ సెన్సెక్స్ 72,668.00 పాయింట్ల వద్ద స్వల్ప లాభంతో ప్రారంభమైంది. తర్వాత 71,327.75 పాయింట్ల కనిష్టాన్ని తాకింది. చివరకు 1,045.46 పాయింట్ల నష్టంతో 71,593.24 వద్ద ముగిసింది. 1.44 శాతం నష్టపోయింది. అలాగే, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ కూడా 371.25 పాయింట్ల (1.64 శాతం) నష్టంతో 22,231.80 వద్ద ముగిసింది. ఈ భారీ నష్టం కారణంగా బీఎస్‌ఈలో నమోదైన కంపెనీలు రూ.11.37 లక్షల కోట్లు కోల్పోయాయి. ఇంతకుముందు రోజు మొత్తం మార్కెట్ విలువ రూ.4,72,35,273.39 కోట్లుగా ఉండగా, ఈ రోజు అది రూ.4,60,97,838.63 కోట్లకు తగ్గింది. మరోవైపు అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధర పెరిగింది. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 4.25 శాతం పెరిగి, 104.46 డాలర్లకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ పడిపోయింది. డాలర్‌తో రూపాయి మారక విలువ 96.78కి చేరింది. గత మే నెలలో అత్యంత కనిష్ట స్థాయి 96.69. గురువారం దీనికి దగ్గరగా రూపాయి విలువ పడిపోయింది. మరోవైపు యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ ఛార్జీల పెంపును కేంద్రం వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఈ నెలలో అమలు కావాల్సిన ఛార్జీలు వచ్చే జనవరి వరకు వాయిదా వేసినట్లు తెలుస్తోంది.

## ఐపీఎల్‌తో మరోసారి పోటీపడనున్న పాకిస్తాన్ సూపర్ లీగ్




పాకిస్తాన్ సూపర్ లీగ్ మరోసారి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌తో పోటీపడనుంది. ఐపీఎల్ జరిగే సమయంలోనే మరోసారి పీఎస్‌ఎల్‌ను ప్లాన్ చేశారు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధికారులు. గతేడాది కూడా ఇలాంటి పరిస్థితే ఏర్పడింది. దీంతో కొంతమంది విదేశీ ఆటగాళ్లు పీఎస్‌ఎల్ ఒప్పందాల నుంచి తప్పుకుని ఐపీఎల్‌లో చేరారు. ఈ చేదు అనుభవం చవిచూశాక కూడా పీఎస్‌ఎల్ ఐపీఎల్‌తో ఢీకొట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. పీఎస్‌ఎల్ 2027 సీజన్‌కు సంబంధించిన తేదీలను లీగ్ నిర్వాహకులు ఇవాళ ప్రకటించారు. ఈ టోర్నీలో వచ్చే ఏడాది మార్చి 18 నుంచి మే 2 వరకు జరుగనుంది. మరోవైపు ఐపీఎల్ 2027 సీజన్‌కు సంబంధించి తేదీలు ఖరారు కానప్పటికీ.. ఇంచుమించు పీఎస్‌ఎల్ జరిగే సమయంలోనే ఐపీఎల్ కూడా జరుగుతుంది. ప్రస్తుతమున్న సమాచారం? ప్రకారం ఐపీఎల్ 2027 మార్చి మధ్యలో మొదలవుతుంది. ఐపీఎల్, పీఎస్‌ఎల్ మరోసారి క్లాష్ కానున్న నేపథ్యంలో మరోసారి విదేశీ ఆటగాళ్ల కోసం రెండు లీగ్‌ల మధ్య పోటీ తప్పకపోవచ్చు. గత సీజన్‌లో క్వెట్టా గ్లాడియేటర్స్‌కు డైరెక్ట్ సైనింగ్‌గా ఎంపికైన స్పెన్సర్ జాన్సన్.. వ్యక్తిగత కారణాలు సాకుగా చూపి పీఎస్‌ఎల్ నుంచి వైదొలిగి చెన్నై సూపర్ కింగ్స్‌లో చేరాడు. శ్రీలంక ఆటగాడు దసున్ షనక లాహోర్ ఖలందర్స్ డీల్‌ను కాదనుకొని రాజస్తాన్ రాయల్స్‌లో చేరాడు. బ్లెస్సింగ్ ముజారబాని ఇస్లామాబాద్ యునైటెడ్‌తో ఒప్పందం రద్దు చేసుకొని కోల్‌కతా నైట్ రైడర్స్‌లో చేరాడు. దీంతో ముజారబానిపైరూా రెండేళ్ల నిషేధం విధించింది.

### విండీస్‌తో రెండో టీ20కి ముందు వైభవ్ విధ్వంసం

విండీస్‌తో రేపు జరుగబోయే రెండో టీ20కి ముందు టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ జట్టు మేనేజ్‌మెంట్‌కు స్ట్రాంగ్ మెసేజ్ పంపాడు. నెట్స్‌లో అతడు భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. అలవోకగా బౌండరీలు, సిక్సర్లు బాదాడు. జట్టు సమీకరణల వల్ల వైభవ్‌కు అవకాశాలు రాని విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వైభవ్ తనలోని విధ్వంసకర కోణాన్ని మేనేజ్‌మెంట్‌కు మరోసారి గుర్తు చేశాడు. నెట్స్‌లో పాకెట్ డైనమైట్ ఇషాన్ కిషన్ కూడా చెలరేగిపోయాడు. వైభవ్‌తో పోటీపడి మరీ షాట్లు ఆడాడు. వీరిద్దరి బ్యాటింగ్ విన్యాసాలు చూసి పోలీసులు, ప్రేక్షకులు, మీడియా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. కాగా, రెండో టీ20 రాంచీ వేదికగా జరుగనుంది. ఇది ఇషాన్ కిషన్‌కు సొంత మైదానం. రేపటి మ్యాచ్‌లో ఇషాన్ ప్రదర్శన కోసం? స్థానికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే, రేపటి మ్యాచ్‌లో భారత్ ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగవచ్చు. ఇదే జరిగితే వైభవ్ సూర్యవంశీకి మరోసారి నిరాశ తప్పదు. మేనేజ్‌మెంట్ సంజూ శాంసన్‌పై విశ్వాసాన్ని కొనసాగించినంత కాలం వైభవ్‌ది ఇదే పరిస్థితి. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో కొనసాగుతుంది.



లక్నో వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కెరీర్‌లో తొలి టీ20 శతకంతో భారత్‌ను విజయతీరాలకు చేర్చాడు.

## స్పోర్ట్స్

### నా ఇంటర్వ్యూకు గంగూలీ హాజరు కాకపోవడం తీవ్రంగా బాధించింది



ఇంటర్నెట్ డెస్క్: తనను భారత క్రికెట్ జట్టుకు డైరక్టర్‌గా తప్పించడం సరిగా అనిపించలేదని రవిశాస్త్రి తెలిపారు. 2016లో తనను కాదని అనిల్ కుంబ్లేను ప్రధాన కోచ్‌గా నియమించారని.. తన ఇంటర్వ్యూకు గంగూలీ హాజరు కాకపోవడం మరింత బాధించిందని గుర్తు చేసుకున్నారు. 2014లో టీమ్‌ఇండియాకు రవిశాస్త్రి డైరక్టర్ ఆఫ్ క్రికెట్ పదవిలో ఉన్నారు. రెండేళ్ల తర్వాత ఆ పదవిని బీసీసీఐ తీసేసింది. ప్రధాన కోచ్ పదవికి దరఖాస్తు చేయాలని రవిశాస్త్రికి సూచించింది. సౌరభ్ గంగూలీ, సచిన్ తెందుల్కర్, వీవీఎస్ లక్ష్మణ్‌తో కూడిన క్రికెట్ సలహా మండలి చివరి క్షణంలో రవిశాస్త్రిని కాదని కుంబ్లేను ఎంపిక చేసింది. "నేను డైరక్టర్‌గా ఉన్నా. రెండేళ్ల తర్వాత బోర్డు సభ్యులు వచ్చి ఆ పదవిని రద్దుచేస్తున్నాం.. హెడ్ కోచ్ పదవికి దరఖాస్తు చేయమని చెప్పింది. నన్ను బయటకు పంపించేందుకు మరో కారణం ఉందని అనిపించింది. ఆ నిర్ణయం నన్ను చాలా బాధించింది. జట్టు కోసం నా శాయశక్తులా కృషి చేశా. నన్ను ఇంటర్వ్యూ చేసేందుకూ గంగూలీ (ాశీబత్తీుజ +ుఅస్త్రబశ్రీఎ) గైర్హాజరు కావడం మరింత బాధపెట్టింది" అని రవిశాస్త్రి తెలిపారు.

**మళ్లీ వచ్చేశా..**

"నా వ్యాఖ్యాత పాత్రను పోషించేందుకు వెళ్లిపోయా. ఆటతోనే మమేకమై ఉన్నా. దాదాపు ఏడాదిన్నరపాటు మంచి అనుభవం సంపాదించా. ఎన్నో పాఠాలను నేర్చుకున్నా. ప్రధాన కోచ్‌గా భారత డ్రెస్సింగ్ రూమ్‌లోకి వచ్చా. ఆటగాళ్లు ఎలా ఆలోచిస్తున్నారనేది అర్థం చేసుకున్నా. జీవితంలో ఇలాంటి ఒడుదొడుకులు సహజమే. వాటన్నింటినీ ఎదుర్కొని ముందుకు సాగా. అవకాశం అందిపుచ్చుకున్నా" అని రవిశాస్త్రి తెలిపారు. కెప్టెన్ విరాట్ కోహ్లీ - రవిశాస్త్రి ద్వయం హయాంలో భారత్ (ుఋఎ ×అఉఋ) విదేశాల్లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.



# స్పిరిట్‌లో ప్రభాస్ డబుల్ లుక్.. సెకండాఫ్‌లో ఊహించని అవతారం?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న అత్యంత ఆసక్తికరమైన ప్రాజెక్టుల్లో 'స్పిరిట్' ఒకటి. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో తనదైన మేకింగ్ శైలిని చూపించిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా తొలిసారి కలిసి పనిచేస్తుండటంతో ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే 'స్పిరిట్' గురించి వస్తున్న వార్తలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. తాజాగా ఈ చిత్రంలో ప్రభాస్ పాత్రకు సంబంధించి ఓ ఆసక్తికరమైన సమాచారం ప్రచారంలోకి వచ్చింది. ఈ సినిమాలో ప్రభాస్ గతంలో ఎన్నడూ కనిపించని విధంగా రెండు భిన్నమైన లుక్స్‌లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ప్రచారంలో ఉన్న సమాచారం ప్రకారం.. 'స్పిరిట్'లో ప్రభాస్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. ఈ పాత్రకు తగ్గట్టుగా ఒక ప్రత్యేకమైన లుక్‌లో ఆయన కనిపిస్తారని తెలుస్తోంది. అయితే సినిమా ద్వితీయార్థంలో ప్రభాస్ మరో భిన్నమైన అవతారంలో కనిపిస్తారనే ప్రచారం ఇప్పుడు ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ రెండు లుక్స్ మధ్య వ్యత్యాసం ఎలా ఉండబోతోంది? కథలో వచ్చే మలుపులకు ప్రభాస్ పాత్ర ఎలా అనుసంధానమై ఉంటుంది? అనే విషయాలపై అభిమానులు చర్చించుకుంటున్నారు. అయితే ఈ వివరాలపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 'స్పిరిట్'లో మాఫియా నేపథ్యానికి కూడా ప్రాధాన్యత ఉండనున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభాస్ పాత్రలో వచ్చే మార్పులు కథను ఏ మలుపు తిప్పుతాయన్నది ఆసక్తికరంగా మారింది. పోలీస్ అధికారిగా ఆయన కనిపించే విధానం ఒకవైపు ఉంటే, ద్వితీయార్థంలో మరో కోణంలో కనిపించడం సినిమాకు కీలక ఆకర్షణగా నిలవవచ్చని అభిమానులు భావిస్తున్నారు. అయితే కథ, పాత్రల స్వరూపం, ప్రభాస్ లుక్స్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న సమాచారం నిజమైతే.. ప్రభాస్‌ను సరికొత్తగా చూపించేందుకు సందీప్ రెడ్డి వంగా ప్రత్యేకంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు భావించవచ్చు. ప్రభాస్‌కు ఉన్న పాన్ ఇండియా క్రేజ్, సందీప్ రెడ్డి వంగా సినిమాల్లో కనిపించే తీవ్రత, విభిన్నమైన పాత్రల రూపకల్పన ఈ ప్రాజెక్టుపై అంచనాలను పెంచుతున్నాయి. దర్శకుడి గత చిత్రాలు ప్రేక్షకుల్లో సృష్టించిన ప్రభావం నేపథ్యంలో 'స్పిరిట్' ఎలా ఉండబోతోందనే ఆసక్తి నెలకొంది.




## దండోరా దర్శకుడితో నితిన్ 'అలియాస్ రుక్మిణి'.. విడుదల తేదీపై కీలక అప్‌డేట్!

టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. ఒకవైపు హీరోగా 'ది ప్యారడైజ్' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకొని మరోవైపు నిర్మాతగా వైవిధ్యమైన ప్రాజెక్ట్‌లను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. ఈ క్రమంలోనే యంగ్ హీరో నితిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా రొమాంటిక్ డ్రామా 'అలియాస్ రుక్మిణి' చిత్రానికి ఆయన నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 'దండోరా' చిత్రంతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న మురళి కాంత్ దేవోత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండటంతో, టాలీవుడ్ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇదిలా ఉంటే, ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కు సంబంధించి చిత్ర యూనిట్ తాజాగా ఓ క్రేజీ అప్‌డేట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా విడుదలకు సంబంధించిన ముఖ్యమైన అప్‌డేట్‌ను రేపు ఉదయం సరిగ్గా 10:08 గంటలకు అధికారికంగా ప్రకటించనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రపు గ్లింప్స్ సినిమాపై మంచి బజ్‌ను క్రియేట్ చేయగా, ఇప్పుడు రాబోయే రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు, ఈ చిత్రంలో నితిన్ సరసన నటిస్తున్న హీరోయిన్ ఎవరనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. త్వరలోనే దీనిపై కూడా చిత్ర బృందం నుంచి క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాకు టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు. 'యూనిసానిమస్ ప్రొడక్షన్స్' పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.



## గ్లామర్‌కే పరిమితం కావాలనుకోవడం లేదు.. ఇకపై అలాంటి పాత్రలే చేస్తా

బాలీవుడ్‌లో తన గ్లామర్‌తో పాటు నటనతోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అందాల భామ దిశా పటాని ఇప్పుడు తన కెరీర్ విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఎక్కువగా గ్లామర్‌కు ప్రాధాన్యం ఉన్న పాత్రల్లో కనిపించిన ఈ ముద్దుగుమ్మ.. ఇకపై వైవిధ్యమైన, బలమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించాలని కోరుకుంటోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణం, ఇప్పటివరకు నేర్చుకున్న విషయాలు, భవిష్యత్తులో ఎలాంటి పాత్రలు చేయాలనుకుంటోందనే అంశాలపై దిశా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. దిశా పటాని తొలిసారిగా 'ఎంఎస్ ధోనీ: ది అన్‌టోల్డ్ స్టోరీ' సినిమాతో ప్రేక్షకులకు పరిచయమైంది. భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో ఆమె నటనకు మంచి గుర్తింపు లభించింది. ఆ సినిమా విడుదలై పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా తన ప్రయాణాన్ని గుర్తు చేసుకుంది. ఈ పదేళ్లలో నటిగా ఎన్నో విషయాలు నేర్చుకున్నానని దిశా తెలిపింది. విభిన్నమైన అనుభవాలు తనను మరింత పరిణతి చెందిన నటిగా తీర్చిదిద్దాయని చెప్పింది. ఇప్పటివరకు తాను ఎక్కువగా గ్లామర్‌కు ప్రాధాన్యమున్న సినిమాల్లో నటించినప్పటికీ, ఇకపై తన కెరీర్‌లో కొత్త ప్రయోగాలు చేయాలనుకుంటున్నట్లు వెల్లడించింది. సినిమా పరిశ్రమలో గ్లామర్‌తో గుర్తింపు తెచ్చుకోవడం ఒక ఎత్తయితే, నటిగా విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించడం మరో ఎత్తు. ఈ విషయాన్ని దిశా పటాని కూడా గుర్తించినట్లు ఆమె వ్యాఖ్యలను బట్టి అర్థమవుతోంది. ఇకపై ఒకే తరహా పాత్రలకు పరిమితం కాకుండా, తనలోని నటనా ప్రతిభను బయటపెట్టే అవకాశాల కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పింది. కేవలం తెరపై అందంగా కనిపించడమే కాకుండా, కథలో కీలక పాత్ర పోషించే క్యారెక్టర్లు చేయాలని ఉందని దిశా తెలిపింది. ప్రేక్షకులు తన పాత్రతో భావోద్వేగపరంగా అనుసంధానమయ్యేలా ఉండాలని, కథను ముందుకు తీసుకెళ్లడంలో ఆ పాత్రకు ప్రాధాన్యం ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం దిశా పటాని 'హోలీగార్డ్స్ సాగా: ది పోర్టల్ ఆఫ్ ఫోర్స్' అనే హాలీవుడ్ చిత్రంలో నటిస్తున్నట్లు సమాచారం. భారతీయ సినిమాలతో పాటు అంతర్జాతీయ ప్రాజెక్టుల్లోనూ అవకాశాలను అందిపుచ్చుకుంటున్న ఆమెకు ఈ చిత్రం కెరీర్‌లో మరో కీలక అడుగు కానుంది.



## 'పని కట్టుకుని మరి చేస్తున్నారు.. ఎందుకు ఇలాంటి పనులు'

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ సంచలన కామెంట్స్ చేశారు. సోషల్ మీడియాలో తనపై, భార్య రష్మికపై వస్తున్న ట్రోల్స్, నెగిటివిటీపై సీరియస్‌గా స్పందించారు. రణబాలి ట్రైలర్ ఈవెంట్‌కు హాజరైన విజయ్.. విమర్శలపై స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. నా సెల్ఫ్ కాన్ఫిడెన్స్ వాళ్లకు బలుపులా అనిపిస్తే నేను తగ్గాలా? ఎవరికోసం నేను మారబోనంటూ వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌లో 90 శాతం కావాలని ఒక గ్రూప్ క్రియేట్ చేస్తున్నవేనని విజయ్ దేవరకొండ ఆరోపించారు. ఒక 50 మంది కూర్చుని ఒక్కొక్కరు 20 నుంచి 1000 అకౌంట్స్ క్రియేట్ చేసి కావాలని నెగిటివిటీని సృష్టిస్తున్నారని విజయ్ విమర్శించారు. రణబాలి సినిమా ట్రైలర్ రాకముందే ఇది బ్రిటీశ్ సినిమా అంటూ కొన్ని వర్గాలు కావాలని వ్యతిరేక ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఎవరినైనా కలవకుండానే, వ్యక్తిగతంగా తెలియకుండానే ఇలా బలమైన అభిప్రాయాలను క్రియేట్ చేయడం వెనుక ఒక పెద్ద మెషినరీ పనిచేస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. తెలుగు సినిమా అయిన రణబాలి కాకుండా మనం జైలర్–2కు పోదాం అని సడెన్‌గా 50 అకౌంట్స్ నుంచి ఒకే రీల్ షేర్ అవుతుందన్నారు. అందరూ ఒకే అభిప్రాయాన్ని రీల్‌గా షేర్ చేస్తున్నారంటే ఎవరో కూర్చొని డబ్బులు పెట్టి మరీ చేయిస్తున్నారని అర్థం.. వ్యవస్థ అలా తయారైంది. దీన్ని మనం ఆపలేమన్నారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ..' ఇప్పుడు డబ్బులు ఇచ్చి చేయిస్తున్న వాడు రేపు ఏఐతో కూడా అదే పని చేయిస్తారు. అప్పుడు ఈ పనిచేసే వాళ్లు ఏం చేస్తారు? సినిమాను ప్రచారం చేయడానికి నేను సపోర్ట్ చేస్తా. ఎవరో ఒకరు బాగుపడతారు. అదే టూల్‌ను ఒకరిని కిందకు లాగడానికి ఉపయోగిస్తే ఎందుకురా ఈ పనులు అనిపిస్తుంది. ఇలా ఇండస్ట్రీలో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి నాకు ఏడేళ్లు పట్టింది. నేను ఖాళీ చేతులతో వచ్చి, నాకు నచ్చిన సినిమాలు చేసుకుంటూ వచ్చా. ఏడేళ్ల నుంచి అర్థం కాలేదు. గత ఏడాది ఈ విషయంలో క్లారిటీ వచ్చింది. నాకు ఏం జరుగుతుందో అర్థమైంది' అనిఅన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512